

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 22, ఆగష్టు 2024 | 16 పేజీలు


## ప్రతీ మండలకార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా




2 లో..

- దిన దిన గండంతో కాలం వెళ్లదీస్తున్న కార్యదర్శుల దీనస్థితి
- వేతనాలకు నోచుకోని పంచాయతీ సిబ్బంది
- నిధుల లేమీతో అప్పుల పాలవుతున్న కార్యదర్శులు
- 24 గంటలు విధుల్లోనే
- ఒక పని పోతే మరొక పని
- ప్రతి రోజు గూగుల్ మీట్
- ఎంపీడీఓ ఆఫీసుల్లో సమావేశాలు

# పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి

ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పని ఒత్తిడితో సతమతమవుతున్నారు. 24 గంటలు విధుల్లోనే ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఒక పని పోతే మరోక పని చేయడం, ప్రభుత్వం కార్యకలాపాలు నిత్యం అమలు చేయడంతో క్షణం తీరిక లేకుండా పనులు చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు పథకాలను, పారిశుద్ధ్య పనులును చేపట్టాల్సి ఉంటుంది. ములుగు జిల్లాలో 9 మండలాల్లో మొత్తం 171 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.



2 లో..

# ఋణమాఫీపై రాజకీయ రగడ

- మాఫీ కాని అన్నదాతల్లో ఆందోళన
- సాంకేతిక లోపమా అధికారుల తప్పిదమా
- సగానికి పైగా ఋణలను ఎందుకు రెన్యూవల్ ఎందుకు చేయలేదు
- అందరికి ఋణమాఫీ అందిస్తామంటున్నా తెలంగాణ సర్కార్
- దాటవేత దోరణి అంటున్న ప్రతిపక్షాలు
- ఆందోళనకు పిలుపిస్తున్న బిఆర్ఎస్

హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రైతంగానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.రెండు లక్షల లోపు పంట రుణమాఫీని చేస్తామని హామి ఇచ్చిన విషయం విధీతమే మొత్తం తెలంగాణ రాష్ట్రంలో వివిధ బ్యాంకుల్లో రెండు లక్షల లోపు రుణం తీసుకున్న వారు 417892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని మొత్తం 31వేల కోట్ల రూణమాఫీని ఆగస్టు 15లోపు చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పటికి ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు.

VS

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్ వసతి గృహాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనంపై ఆరా తీశారు. ఇంటర్ మీడియట్ తరగతులను కలెక్టర్ సందర్శించి ఆర్థిక, భౌతిక శాస్త్రానికి సంబంధించిన ...



16లో.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.. 16లో..

## 15 రోజులలో నిధులను రికవరీ చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి: ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 2016-2017 నుండి 2018-2019 వరకు మంజూరు చేసిన యూనిట్లకు సబ్సిడి నిధులు డ్రా చేసిన లబ్దిదారుల నుండి 15 రోజుల్లో నిధులు రికవరీ చేయాలని జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ నిధులు డ్రా చేసిన అంశంపై సమావేశం నిర్వహించారు.

# ఋణమాఫీపై రాజకీయ రగడ

మొదటి పేజీ తరువాయి

టెక్నికల్ ప్రాబ్లమా అధికారుల తప్పిదమా..? సగానికి పైగా రైతుల రుణాలను ఆయా బ్యాంకుల అధికారులు ఎందుకు రిన్యెల్ చేయలేదని రిన్యెల్ కాని రైతులకు రుణమాఫీ లీస్టులు రాకపోవడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటి వరకు 18వేల కోట్ల రుణాన్ని మంజూరి చేశామని వ్యవసాయ అధికారులు ప్రభుత్వం చెబుతున్నప్పటికి చాలా మంది రైతులు తమకు రుణమాఫీ కాలేదని, వ్యవసాయ అధికారుల చుట్టు కాల్లు అరిగేలా తిరుగుతున్నారు. కాగా ప్రతిపక్షాలు మాత్రం రుణమాఫీపై తెలంగాణ సర్కార్ మాట తప్పిందని అన్నదాతలు ఆందోళనలు చేయాలని పిలుపుచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, నియోజకవర్గాలో ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలకు బిఆర్ఎస్ పార్టీ పిలుపునివ్వడం, అక్కడక్కడ ఆందోళన చేయడం, పంట రుణమాఫీ వ్యవహారానికి రాజకీయ రంగుపులుముకుంది. ఇంకా 11వేల కోట్ల రుణమాఫీ కావాల్సి ఉందని రైతులు ఎవరు అధైర్య పడవద్దని టెన్నికల్ ప్రాబ్లమ్ వలన కొంత మంది రైతులకు రుణమాఫీ కాని అన్నదాతల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇప్పటికే వెల్లడించారు. కాగా ప్రతి మండల కేంద్రంలో పంట రుణమాఫీ కాని రైతుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేసి ఒక్కో మండలానికి ఒక్కో అధికారిని నోడల్ అధికారులను నియమించింది. అధికారులు రుణమాఫీ కాని కుటుంబాల ఇండ్లకు వెళ్లి నిర్ధారించి జాబితా రూపొందిస్తారని ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నప్పటికి రైతు పంట రుణమాఫీని రాజకీయంగా వాడుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఆందోళకు పిలుపునివ్వడం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ రగడ రాజుకుంది. రూపాయలు రెండు లక్షల కంటే ఎక్కువ ఉన్న వాళ్లు పై మొత్తాన్ని చెల్లిస్తే ప్రభుత్వం బ్యాంకుల్లో రెండు లక్షల రూపాయలను జమ చేస్తుందని, తెల్ల రేషన్ కార్డు లేకున్నా మాఫీ చేస్తామని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం స్పష్టం చేసింది. ముగ్గురు రైతులకు ఒకే రేషన్ కార్డు ఉంటే ఎవరికో ఒకరికి మాత్రమే పంట రుణమాఫీ వర్తిస్తుందని మిగతా ఇద్దరు రుణాన్ని చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారి చేసింది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని కొన్ని సహకార సొసైటీలు కొన్ని ప్రైవేటు బ్యాంకుల్లో రుణం తీసుకున్న అన్నదాతలకు నిరాషే మిగిలిందని అన్నదాతలు వాపోతున్నారు. ఆయా బ్యాంకుల్లో అధికారులు సహకార సొసైటిలో ఉన్న అధికారుల అలసత్వం కొందరి రైతుల పంట రుణమాఫీని రెవన్యూవల్ చేయకపోవడం సరైన ఫార్మెట్‌లో లీస్ట్ తయారు చేయకపోవడం వలన అధికారుల తప్పిదానికి అన్నదాతలు రుణం విముక్తి కాక విలవిలలాడుతున్నారు. వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం ఊకల్ సహకార సొసైటి, వంచనగిరిలోని సహకార సొసైటి, సంగెం మండలం చింతలపల్లి సొసైటి, కాపులకనపర్తి సహకార సొసైటిలోని పరిధిలోని గ్రామాల రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ విషయంపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయా సొసైటి చైర్మన్లు రైతుల పక్షాన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. కాపులకపర్తి పరిధిలోని ఆరు గ్రామాల రైతులకు రుణమాఫీ వర్తించకపోవడం శోచనీయమని ఆయా గ్రామాల పరిధిలోని రైతులు ప్రభాతవార్తకు తెలిపారు. కాగా మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్లలో రైతులు తమ వివరాలను అందించాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. సంబంధిత ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికి పంట రుణమాఫీ వర్తించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర సర్కార్ సైతం రుణమాఫీ కాని అన్నదాతలకు వెంటనే రునమాఫీ చేసి ఆదుకోవాలని అన్నదాతలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి

మొదటి పేజీ తరువాయి

ప్రధానంగా ములుగు ఏజెన్సీ ప్రాంతంలో మెజారిటీ గిరజన గ్రామాలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ప్రజలకు త్రాగునీరు, రోడ్లు పరిశుభ్రత, ఇంటి పన్ను వసూలు తదితర పనులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, వర్షాకాలం అయినందున గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉంటుంది. నిత్యం పనులు చేపడుతూ ఉండటం, ఎలాంటి తీరిక లేకుండా ఉండటంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారు. తెలంగాణ రాష్టంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు తీసుకోవడం, వాటిని కేటగిరి ప్రకారం రాని వారికి కేటగిరి 1.2,3.4,5 ద్వారా భబాగాలుగా చేసి వాటిని కంప్యూటర్‌లో పొందుపరుచుటం జరిగింది. ఓటరు లిస్టులో అసెంబ్లీ జాబితా ద్వారా వార్డుల వారిగా ఓటర్ల జాబితాను తయారు చేస్తుండటం, ఇంటి పన్నులు వసూలు చేసి, వాటిని ఆన్‌లైన్ లో అప్‌డేట్ చేయడం, రెండు రోజుల క్రితం వరకు స్కిల్ సర్వే, ఇంటింటి సర్వే పూర్తి చేయడం వంటి పనులు చేశారు. ప్రతి రోజు కేటగిరి ప్రకారం సానిటేషన్స్ పొటోలు కేటగిరి రోడ్లు 1, కేటగిరి రోడ్లు 2, రోడ్లు 3 ప్రతి రోజు ఫొటోలు పెట్టాల్సి ఉంటుంది. ఎంపీఓ ప్రతీరోజు గూగుల్ మీట్, రెండు రోజులకు ఒకసారి ఎంపీడీఓ ఆఫీసులో మీటింగ్స్, ఏసిఎల్‌బి కలెక్షన్ వీక్లీ మీటింగ్స్, ప్రతీ రోజు సానిటేషన్ ఫొటోలు పెట్టాల్సి ఉంటుంది. ప్రతి మంగళవారం డ్రై డే, ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే ప్రోగ్రాం నిర్వహించాల్సి ఉంటుంది.

అలాగే నేషనల్ పంచాయతీ అవార్డుల ప్రక్రియ గురించి ఆన్‌లైన్‌లో వర్క్ చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు పీపీవి, బిపీపీవి, టికేపి డూజర్‌తో పనిచేయించాలి. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా పనులు చేయడానికి పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారు. ఎస్ఎఫ్‌సి నిధుల నుండి సిబ్బంది జీతాలు చెక్కులు కొట్టినప్పటికీ సాలరీలు వారి అకౌంట్‌లలో క్రెడిట్ అవడం లేదని వాపోతున్నారు. కొన్ని గ్రామ పంచాయతీలలో సిబ్బందికి చెందిన 5 నెలలు, 6 నెలల జీతాలు చెల్లించడం జరుగడం లేదు. దీనితో పంచాయతీ సిబ్బంది కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారు నిస్సహాయులవుతున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త సేకరించడానికి ట్రాక్టర్ నడుపుతున్నందున ట్రాక్టర్‌లో డీజిల్ పోసేందుకు దిన దిన గండం అవుతుందని వారు పేర్కొంటున్నారు. అలాగే ఫాగింగ్ చేద్దామంటే మిషన్‌కు పెట్రోల్, ట్రాక్టర్ కు డీజిల్ పోయడానికి డబ్బులు లేక పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

## రైతులకు వెంటనే ఋణమాఫీ చేయాలి : బిజేపీ

మంగపేట రైతు వేధిక ముందు ఆంధోళన



మంగపేట ప్రభాతవార్త : తెలంగాణా రాష్టంలో అధికారంలోకి వస్తే రైతులకు 2లక్షల ఋణాలు మాఫీ చేస్తామని తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని దీనిని నిరశిస్తూ బుధవారం మధ్యాహ్న సీఎం దిష్టి బొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించ డంతో అక్కడ ఉధృక్త వాతావ రణం నెలకొంది. మంగపేట మండలంలోని రైతు వేదిక వద్ద రైతులతో కలిసి బిజేపీ నాయకులు 2లక్షల రైతు ఋణమాఫీ పూర్తి చేస్తామని మాట ఇచ్చి మాట తప్పారని రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు వేదిక ముందు దిష్టి బొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకు న్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేస్తే ఊరుకునేది లేదని రైతులకు అండగా బిజేపీ పార్టీ ఉంటుందని ఋణమాఫీ చేయ కుంటే పోరాటం ఉధృతం చేస్తామని బిజేపీ నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిజేపీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రతాప్, చల్లా రాంకీ, మండల నాయకులు పోదెం సుధాకర్ బిజేవైఎం మండల అధ్యక్షులు రాజేష్. జిల్లా కార్యదర్శి కటుకోజు ప్రశాంత్, జిల్లా నాయకులు పైడిపల్లి చంద్రం, మండల కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, మండల సోషల్ మీడియాఇంచార్జి ఎంబటి నవీన్,శివ తదితరులు పాల్గోన్నారు.

## ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రైతులకు రుణమాఫీ చేస్తామని హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మీ నగరం గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు లక్ష్మీనగరం గ్రామం వద్ద ఏపీజీ వీబీ బ్యాంకు ఎదురుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. రైతులకు రైతు భరోసా రూ.15 వేలు చెల్లించాలని, దుమ్ముగూడెం మండలంలోని అన్ని బ్యాంకుల్లో రుణమాఫీ కొరకు 5843 మంది రైతులు అర్హులు కాగా .. కేవలం 3451 మంది రైతులకే రుణమాఫీ జరిగిందని, ఇంకా రుణమాఫీ కాని రైతులు 2391 మంది ఉన్నారని, ఇంకా 40 శాతం రైతులకు రుణమాఫీ అందలేదని ఆయన అన్నారు. రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి కార్యదర్శి కణితి రాముడు, నాయకులు జాని పాషా, దామెర్ల శ్రీనివాసరావు, కొత్తూరు సీతారామారావు, నోముల రామిరెడ్డి, బొల్లి వెంకట్ రావు, దన్ని అప్పారావు, పొడియం సుబ్బారావు, మడకం రామారావు, మొత్కూరి శ్రీకాంత్, జుంజురి జైసింహా, జెట్టి రామకృష్ణ, జిలకర్ర గంగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## శోభాయమానంగా శ్రీరామకోటి పుస్తకాల నిమజ్జనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో రామ భక్తులు శ్రీరామకోటి లిఖించిన పుస్తకాలు బుధవారం సాయంత్రం గోదావరి ఒడి మార్గాన రామయ్యకు చేరే కార్యక్రమంలో అత్యంత శోభాయమానంగా సాగింది. ఈ తంతు మధ్యాహ్నం 3 గంటలకు సాంప్రదాయంగా మంగళ వాయిద్యాలతో అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ఊరేగింపుగా ఆలయం నుంచి తీసుకుని వచ్చి బ్రిడ్జిపై నుంచి పవిత్రగోదావరి నదిలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి చేతులమీదుగా నిమజ్జనం చేశారు. అదేవిధంగా ముందుగా అర్చకస్వాములు గోదావరి నదీపూజ, రామకోటి పుస్తకపూజ కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు ఊరేగింపు సమయంలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా పట్టణ సీఐ సంజీవరావు స్వయంగా పర్యవేక్షించారు. రామకోటి పుస్తకాల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది, అర్చకులు రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయం నందు గైర్హాజరు ఉద్యోగులకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసాచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టర్ శేషగిరిరావు, ఎంవీటీసీ డిప్యూటీ మేనేజర్ రామకృష్ణ, డీవైపీఎం అవినాష్, పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వరరావు, ఎస్ఈ మధుసూదన్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, ఏఐటీయూసీ నాయకులు సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పోస్టు మెట్రిక్‌బాలుర వసతి గృహాన్ని స్థానిక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు చైర్మన్ హోదాలో తనిఖీ చేశారు. హస్టల్‌లో విద్యార్థులకు భోజనం, పడక గదులు, స్నానాల గదులు పరిశీలించారు. హస్టల్ వార్డెన్ ఇక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వంటశాల శుభ్రత పాటించాలని, విద్యార్థులకు సమిష్టి భోజనం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.చైతన్య, లీగల్ రిటైనర్ పీ.వెంకటేశ్వర్లు, తిరుమలరావు పాల్గొన్నారు.

# రాజకీయ భవితవ్యానికి యూత్‌కాంగ్రెస్ వేదిక

## జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల నుండి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేనప్పటికీ మంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న యువకులు తమ రాజకీయ భవితవ్యాన్ని సుగమం చేసుకోవడానికి యూత్ కాంగ్రెస్ విభాగం మంచి వేదికగా ఉంటుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ కమిటీల ఎన్నికల నేపథ్యంలో సభ్యత్వ నమోదు గురించి అవగాహన కలిగించేందుకు గూడూరులో బుధవారం నిర్వహించిన సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రారంభించారని, రెండు రోజులుగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీలకు ఈ ఎన్నికలు ఉంటాయన్నారు. అధ్యక్షుడితో పాటు ఇతర కార్యవర్గ సభ్యుల నియామకానికి సంబంధించి సామాజికవర్గాల వారీగా వెసులుబాటు కల్పిస్తున్నామని, ఈసారి కమిటీలలో ట్రాన్స్ జండర్స్‌కు కూడా అవకాశం ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. పార్టీలోని యువతను ప్రోత్సహించే లక్ష్యంతోనే యూత్ కాంగ్రెస్ కమిటీల ఎన్నిక ప్రక్రియను ప్రత్యేకంగా చేపట్టడం జరుగుతున్నదన్నారు. వచ్చే నెల 14 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు. యూత్ కాంగ్రెస్ సభ్యుడిగా తమ పేరు నమోదు చేసుకోవడానికి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఎన్నికైన కమిటీల పదవీకాలం మూడేళ్ల వరకు ఉంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణాల పంపిణి ప్రక్రియపై బిఆర్ఎస్ పార్టీ అర్థం లేని ఆరోపణలు చేస్తున్నదన్నారు. రుణమాఫీ ప్రక్రియలో కొన్ని సాంకేతిక లోపాల కారణంగా చోటు చేసుకుంటున్న జాప్యంపై నానా యాగీ చేస్తూ రాజకీయ స్వార్థాన్ని ప్రదర్శిస్తున్నది తప్ప వారు చేసే ఆరోపణల్లో ఎంత మాత్రం వాస్తవం లేదని ఆయన కొట్టి పారేసారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధుతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






## దిగజారుడు మాటలు మానుకోవాలి

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌కు చెందిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సిఎం రేవంత్‌రెడ్డి పట్ల చేసిన వ్యాఖ్యానాలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆరోపించారు. గూడూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచితమైన వ్యాఖ్యలు చేసిన తక్కెళ్లపల్లి తిరిగి సిఎంపైనే ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి అని, శాంతి భద్రతలను కాపాడే సందర్భంలో ప్రాణత్యాగం చేసిన ఆయన విగ్రహాన్ని సచివాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు సిఎం చేస్తున్న ప్రయత్నాన్ని బిఆర్ఎస్‌పార్టీ వ్యతిరేకించడం అవివేకమన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కూల్చివేస్తామని మాట్లాడడం కూడా వారి అహంకారపూరితమైన వైఖరికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలపై కూడా అర్థం లేని ఆరోపణలు చేస్తూ ఓర్వలేని తమ నైజాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఎవరు అండగా నిలబడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా తమ పద్ధతులు మార్చుకోవాలని ఆయన అన్నారు.

# ఓటరు జాబితాలపై ప్రారంభమైన కసరత్తు

## స్థానిక ఎన్నికలకు కనిపిస్తున్న సంకేతాలు

## గూడూరు మండలంలో ఇక 41 పంచాయతీలు

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

వచ్చే రెండు మాసాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని జరుగుతున్న ప్రచారానికి అధికారులు చేపట్టిన ఓటర్ల జాబితాల పరిశీలన ప్రక్రియ బలం చేకురుస్తున్నది. వచ్చే నెల చివరి కల్లా పంచాయతి ఎన్నికలు మూడు దశల్లో పూర్తి చేస్తారని ఇప్పటికే గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతుండగా రిజర్వేషన్ల ప్రక్రియకు సంబంధించి జన గణన, కుల గణన అంశాలపై ప్రభుత్వ ధృష్టి సారిస్తున్నందున్న ఎన్నికల ప్రక్రియలో కొంత జాప్యం జరగవచ్చన్న ప్రచారం కూడా చోటు చేసుకుంటున్నది. అయితే రెండు రోజులుగా గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల జాబితాల పరిశీలన ప్రక్రియకు అధికారులు తెర లేపడంతో ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమవుతున్నదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాల ఆధారంగా పోలింగ్ స్టేషన్‌ల వారీగా తొలుత జాబితాలను సరి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో అన్ని గ్రామపంచాయతీలలో ఈ ప్రక్రియకు తెరలేపారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది ఓటర్ల జాబితాలతో రెండు రోజులుగా కుస్తీ పడుతున్నారు. అసెంబ్లీ పోలింగ్ స్టేషన్ల వారీగా తొలుత ఓటరు జాబితాల్లో ఓటర్ల పేర్లను పరిశీలించి ఒకే వార్డుకు, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేరువేరు పిఎస్‌లలో ఉన్న వారిని గుర్తించే ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో గూడూరు మండలంలో కూడా ఈ ఓటర్ల జాబితాల పరిశీలన ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణల పర్యవేక్షణలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులుగా ఓటర్ల జబితా పనులతో బిజీబిజీగా ఉన్నారు. తొలుత పిఎస్‌ల వారీగా సరి చేసిన తర్వాత గ్రామపంచాయతి వార్డుల వారీగా కూడా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి తాజాగా ఉత్తర్వులు కూడా జారీ అయినట్లు తెలుస్తున్నది. ఇప్పటి వరకు మండలంలో 39 గ్రామపంచాయతీలు ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా గూడూరు మండలంలో కూడా మరో రెండు గ్రామపంచాయతీలు కూడా ఏర్పాటు కాబోతున్నట్లు తెలిసింది. ఈ దిశగా గెజిట్ ప్రకటన కూడా ఇటీవల విడుదల కాగా మండల పరిషత్ అధికారులు మొత్తం 41 గ్రామ పంచాయతీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన విధంగా ఓటర్ల జాబితాలను తయారు చేసే దిశగా కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎంపిఓ సత్యనారాయణ మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు కేవలం ఇప్పుడు అసెంబ్లీ పోలింగ్ స్టేషన్ల వారీగా మెర్జింగ్ ప్రక్రియను మాత్రమే కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు.



## సిఎంను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీకి లేదు

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు లేదని, సిఎం పట్ల ఆయన మాట్లాడిన తీరుపై బేషరతుగా సిఎంకు క్షమాపణ చెప్పాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్ పార్టీ వైఖరి గర్హనీయమన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సిఎం చేస్తున్న ప్రయత్నాలను అభినందించాల్సింది పోయి సిఎంపైనే నోటికొచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోబోరన్నారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడిన తీరును తామంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కన్నబోయిన వెంకన్న, చల్ల వెంకట్‌రెడ్డి, కోరె కుమారస్వామి, హెచ్చు శివకృష్ణ, కట్ల విష్ణు, బండెల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జర్నలిస్టులు

*కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త*

గతంలో కేసముద్రం ఎస్ఐ విధులు నిర్వహించి ప్రస్తుతం నెల్లికుదురు ఎస్ఐగా కొనసాగుతున్న రమేష్‌బాబు జన్మదిన వేడుకలను అక్కడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎసళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరు శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. హెచ్‌ఎం బి రాజు, ఉపాధ్యాయులు నాగయ్య, రాజు, పాత్రికేయులు రవి, శ్రీను, రేవంత్, రవిచంద్ర, జగన్, దామోదర్, యాకన్న, ఉమేష్, చారి, మహేందర్ పాల్గొన్నారు.



## రైతులకు మునగ విత్తనాల పంపిణి

*కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఐటిసి భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల మొక్కలు, మునగ మొక్కలు పంపిణి చేసారు. ఆ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి సంకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు. రైతు సంఘాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వ్యవసాయంలో ప్రోత్సహిస్తున్నదన్నారు. సాంకేతిక సూచనలు అందివ్వడంతో పాటు రైతులకు పనిముట్లు కూడా ఉచితంగా అందజేస్తు రైతుల అభివృద్ధికి తోడ్పడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ పిసి కదూరి రమేష్, సిఓ నాగెల్లి దాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## గ్రంథాలయాన్ని సందర్శించిన రాష్ట్ర చైర్మన్

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*



గూడూరులోని శాఖా గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పత్రికలు, సాహిత్య పుస్తకాలు, ఇతర విజ్ఞాన సంబంధమైన పుస్తకాల అందుబాటు వివరాలను లైబ్రేరియన్ మేర్గు నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయానికి నిత్యం వస్తున్న పాఠకుల సంఖ్య వివరాలను తెలుసుకున్నారు. కాగా గ్రంథాలయానికి శాశ్వత భవన సదుపాయం లేక అద్దె గదిలో నిర్వహిస్తున్న పరిస్థితిని లైబ్రేరియన్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఇక్కడ గ్రంథాలయం కొరకు భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ రియాజ్‌ను లైబ్రేరియన్ నరేష్ శాలువాతో సన్మానించారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**-విద్యార్థులకు వేడి వేడి ఆహారం అందించాలి**

**-ప్రతి ఒక్కరూ హ్యాండ్ వాష్, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి**

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

*కాటారం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్యాల్ కులాల సంక్షేమ హాస్టల్‌లో బాలికలకు డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా హాస్టల్, ఎస్సీ బాలికల హాస్టల్‌లో



ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. జ్వర పరీక్షలు, రక్తహీనత పరీక్షలు, వివిధ ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాష్‌ల గురించి, జీనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వసతి గృహాల్లో పరిశుభ్రత గురించి వంటశాలలు, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు, ఈగలు వాలిన పదార్థాల ను విద్యార్థినీలకు పెట్టరాదని, ఎప్పుడైనా సరే వేడి వేడి పదార్థాలను వండి పెట్టాలని పరిశుభ్రమైన నీటిని ఇవ్వాలని హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్‌లకు తెలియ జేశారు. హాస్టల్‌లలో కూడా డ్రైడే పాటించాలని తెలిపారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పి గీత, హెల్త్ అసిస్టెంట్ తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎంలు కే.రజిత, జే.సునీత, స్వరూప రాణి, ఆశా వర్కర్‌లు, కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పిఏసిఎస్ సిబ్బంది..!

**-కొర్లకుంట పిఏసిఎస్ డైరెక్టర్ మహమ్మద్ అల్లాఉద్దీన్**

*మహాముత్తారం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*

మహాముత్తారం మండలంలోని పిఏసిఎస్ బ్యాంకు అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని కొర్లకుంట పిఏసిఎస్ డైరెక్టర్ మహమ్మద్ అల్లాఉద్దీన్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. గత 15సంవత్సరాల నుండి అదే ఆబ్యాంకులో ఖాతాదారులగా ఉన్న రైతులకు రుణమాఫీ కావడం జరిగిందన్నారు. అయినా కూడా డబ్బులు ఇవ్వకుండా రైతుబంధు డబ్బులకు సంబంధంలేని బ్యాంకు అకౌంట్లో పడితే మాత్రమే మీకు రుణమాఫీ డబ్బులు ఇస్తామని లేకుంటే ఇవ్వమని తేల్చి చెప్తున్నారన్నారు. దీంతో ఏంచేయాలో అర్థంకాక అన్నదాతలు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. అలాగైన వాళ్ల బ్యాంకుకు రైతుబంధు పడేటట్లు అకౌంట్‌కు అనుసంధానం చేద్దామనుకుంటే దానికి సంబంధించిన సైట్ ఓపెన్ కావడం లేదన్నారు. కావున రైతులను ఇబ్బందులు పెట్టకుండా వారం రోజులలో రుణమాఫీ డబున్నలు ఇవ్వాలని లేని యెడల రైతులతో కలిసి బ్యాంకు ముట్టడి. ధర్నాకు దిగడం జరుగుతుందని హెచ్చరించారు.

## నేరాల నియంత్రణ సీసీ కెమెరాలతోనే సాధ్యం

**-కాటారం సిఐ ఈ.నాగార్జున రావు**

**-పెగడపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సిఐ**

*మహాముత్తారం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*



నేరాల నియంత్రణ సీసీ కెమెరాల తోనే సాధ్యపడుతుందని కాటారం సిఐ ఈ.నాగార్జున రావు అన్నారు. బుధవారం మహాము త్తారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో గ్రామ కూడలిలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్‌తో కలిసి కాటారం సిఐ నాగార్జున రావు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన పెగడపల్లి గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మండలంలో మిగిలిన అన్ని గ్రామాల ప్రజలు కూడా సంఘటితంగా ఏర్పడి సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని సిఐ నాగార్జున రావు పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంలో సహాయ సాకారాలు అందించి పటిష్టమైన భద్రత కలిగిన గ్రామాలుగా రూపుదిద్దే విధంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీతాలు లేక కొట్టుమిట్టాడుతున్న జీపి సిబ్బంది..!

**-విధులు బహిష్కరించి కూలీ పనులకు..**

*కాటారం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*



తిండికి తిప్పలై 10నెలల నుండి జీతాలు లేక కొట్టుమిట్టాడు తున్నామని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆవేదన వెలిబుచ్చారు. దీంతో చేసేదేమి లేక విధులు బహిష్కరించి రోజువారి కూలీ పనులకు వెళ్తున్నట్లు తెలిపారు. రాత్రి, పగలు పనిచేసినా గత 10నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. పారిశుద్ధ్య పనులు చేస్తే ప్రభుత్వం మాత్రం మాపట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. పొట్టకూటి కోసం పనిచేస్తే ప్రస్తుతం జీతాలు రాక తమకు కుటుంబ పోషన ఎంత ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం పంచాయతీ సిబ్బందికి 150కోట్లు విడుదల చేశామని పేపర్ ప్రకటనలు మాత్రమే ఇచ్చారని కానీ అది అమలుకు నోచుకోలేదన్నారు. వారం రోజులు రైతుల వద్దకు కూలీ పనులకు వెళ్తామని, వారం రోజులు పంచాయతీ పనులకు వస్తామని తెలిపారు. ఒవక్క పంచాయతీ కార్యదర్శి ఉదయం పనిలో నిమగ్నమై ఉండాలని చెబుతున్నారని, జీత మాత్రం ఇవ్వడం లేదని బుధవారం విధులను బహిష్కరించినట్లు తెలిపారు. దీంతో చేసేదేమి లేక పంచాయతీ కార్యదర్శికి సిబ్బంది అందరూ కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. పూర్వం నుండి పలు ప్రభుత్వాలు బిల్ కలెక్టర్, కారోబర్ వ్యవస్థ తీసుకువచ్చి పంచాయతీ రికార్డు తమ వద్దనే ఉండేదని, గత ప్రభుత్వం అందరూ ఒకటే అని మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చిందని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే జీపి కార్మికుల సమస్యలు పట్టించుకొని వెంటనే జీతాలు విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## విద్యార్థులు మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

*కాటారం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*



విద్యార్థులు మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర కళాశాలలో ఎస్సై అభినవ్ మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలిచి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. అనంతరం విద్యా ర్థులు మత్తు పదార్థాల నిర్మూలనపై వ్యాస రచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి ప్రోత్స హించారు. గిరిజన గురుకుల కళశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ ఏర్పాటుకు తోడ్పడాలి

**-కాటారం సిఐ ఈ.నాగార్జున రావు**

**-కస్తూరిభాలో యాంటీడ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన**

*మహాముత్తారం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*

మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పలితాలను, వాటి వినియోగంతో తీసుకునే చట్టపరమైన చర్యలను విద్యార్థులకు కాటారం సిఐ ఈ.నాగార్జున రావు వివరించారు. బుధవారం మహాముత్తరం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మత్తుపదార్థాల నిర్మూలనపై కాటారం సిఐ నాగార్జున రావు మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్‌తో కలిసి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థులు బాధ్యతగా భావించి సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణకు ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలన్నారు. మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి స్పీచ్ కాంటెస్ట్‌ను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.




## కోటగుళ్ల గోశాల గోమాతలకు దానబస్తాల వితరణ

*గణపురం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ల గోశాల గోమా తలకు వరంగల్‌కు చెందిన వ్యాపారవేత్తలు తౌనుపునూరి రమాదేవి-నాగేశ్వరరావు, కొండూరు నిమ్మల-వెంకట్రాజం దంపతులు బుధవారం దానబస్తాలను అందజేశారు. మొదట వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పటుటన వస్త్రాలను సమర్పించారు. ఈసందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాధరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో వెనిశెట్టి రాజకుమారి, పంచాక్షరయ్య, వెనిశెట్టి హరిక-చందు దంపతులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా పోచమ్మ తల్లికి మొక్కులు

*గణపురం, ఆగష్టు 21, (ప్రభాతవార్త)*



శ్రావణ మాస ఉత్సవాలను పురస్కరి ంచుకొని మండల కేంద్రంలోని పోచమ్మ తల్లికి భక్తులు మొక్కు లను చెల్లించుకున్నారు. గతవారం విశ్వబ్రాహ్మణ కుల పెద్దల ఆధ్వర్యంలో బుధవారం తొలి మొక్కులు చెల్లించడంతో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తిరుగువారం బుధవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డబ్బు చప్పుళ్లతో అమ్మవారి దేవాలయానికి చేరుకొని సాంప్రదాయ బద్ధంగా ప్రదక్షిణలు పూర్తిచేసి చీరే, సారే సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో పూజలను కులపెద్దలు పూజారులు చిలుమోజు పెద్దరాజు, శంకర్, భాస్కర్, రాజు, కిరణ్, బాలాజీ నవీన్, చిలుమోజు ప్రమీల వీరలక్ష్మీ, రాధిక, బాలాజీ సరోజన, రాజయ్య, ఉమాదేవి, మమత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం నేడు బిఆర్ఎస్ ధర్నా

*హన్మకొండ జిల్లా బూరో- ప్రభాతవార్త:*



ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ పథకం వర్తించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫేసర్ జయశంకర్‌సర్ స్మృతివనం(ఏకశిలా పార్కు) వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీచీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుదవారం బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా పార్టీ కార్యాయలంలో బుదవారం ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం రైతులను రాజులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల పాలు చేస్తోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పి ఎన్నికల్లో లబ్ధిపొందిన కాంగ్రెస్ నేడు కొంత మందికే చేసి రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, కార్పొరేటర్లు బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, లోహిత రాజు, సోదా కిరణ్, నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, వేణు, యాదగిరి నాయకులు మసూద్, జనార్ధన్‌గౌడ్, పులి రజినీకాంత్, నరెడ్ల శ్రీధర్, బండి రజినీకాంత్, రవీందర్‌రావు, కృష్ణ సదాంత్, షఫీ, ఖలీల్, రఘు, రామస్వామి, వెంకన్న, రాజు, రాజ్‌కుమార్, విద్యార్థి నాయకులు వీరస్వామి, రాకేష్‌యాదవ్, రాజగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాటికొండ రవికిరణ్‌గౌడ్

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ రవికిరణ్‌గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ బుదవారం రోజు నియమించినట్లు ఒక ప్రకటణలో పేర్కొన్నారు. గతంలో ఈయన బిజెవైఎం తహరాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా బిజెవైఎం శాయంపేట మండల శాఖ అధ్యక్షునిగా వరంగల్ రూరల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా, బిజెవైఎం జిల్లా అధ్యక్షునిగా రెండు సార్లు, జీడబ్ల్యూఎంసీ నాలుగవ డివిజన్ ఇంచార్జిగా, భూపాలపల్లి అసెంబ్లీ జూనియర్ కన్వీనర్గఆ పార్టీకి సేవలు అందించారని వెల్లడించారు. అంతే కాకుండా 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తన సతీమణిని తహరాపూర్ గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించుకున్నానని అన్నారు. ఈయన నియమాకానికి సహకరించిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్, బిజెపి హన్మకొండ జిల్లా అధ్యఓఉరాలు రావు పద్మ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్‌రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తన మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చుతూ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## చల్లంగా దీవించు పోచమ్మతల్లి

### -మాజీ సర్పంచ్ భూక్య రమేష్

*శాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త*

సూర్యానాయక్‌తండా ప్రజలను పోచమ్మతల్లి చల్లగా దీవించాలని సూర్యానాయక్‌తండా మాజీ సర్పంచ్ భూక్య రమేష్ అన్నారు. మండలంలోని సూర్యానాయక్‌తండా గ్రామంలో బుదవారం నాడు అత్యంత ఘనంగా పోచమ్మభోనాలను సమర్పించారు. సూర్యానాయక తండా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయాన్ని చేరుకొని బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మేకలు గొర్రెలు కోళ్లతో బలిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు అజ్మీర లక్ష్మణ్, మాలోతు వసురం, రామన్, బాష, కాంగ్రెస్ గ్రమ శాఖ అధ్యక్షుడు సుమన్, రఘు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, మాజీ ఎంపిటిసి రెడ్డినాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వల్లెపు దుర్గయ్యకు నాలుగేళ్ల జైలు శిక్ష

*శాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త*

తహరాపూర్ గ్రామానికి చెందిన వల్లెపు దుర్గయ్యకు నాలుగేళ్ళు కఠిన కారాగార శిక్షతో పాటు ఏడు వేలు జరిమానా విధించినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తహరాపూర్ గ్రామానికి చెందిన వల్లెపు దుర్గయ్య అదే గ్రామానికి చెందిన వల్లెపు వీరమ్మ ఇంట్లో చొరబబడి అసభ్యకర్తంగా ప్రవర్తించి చంపుతానని బెదిరించి ఆమెకు మచ్చ తెచ్చాడని గత నాలుగేళ్ల కిందట శాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ ఏ.ప్రవీణ్‌కుమార్ విచారణ జరిపి వెల్లపు దుర్గయ్యపై యుఎస్448, 354, 506 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ ఫైల్‌ను పరకాల కోర్టుకి పంపడం జరిగిందని అన్నారు. పరకాల కోర్టు జడ్జి శాలిని సాక్ష దారాలు పరిశీలించి ముద్దాయికి నాలుగేళ్ళ కఠిన కారాగార జైలు శిక్ష ఏడు వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశ పెట్టి నిందితులకి శిక్ష పడేలా కోర్టు విదులు సక్రమంగా నిర్వర్తించిన కోర్టు పోలీసుల జె.శ్రీనివాస్, ప్రసాద్, కే.రతన్‌లను పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, శాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రంజిత్‌రావు, శాయంపేట ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్‌లు వారిని అభినందించారు.

## నాటుదాం ఒక చెట్టు- అమ్మపేరు మీద కార్యక్రమంపై సమీక్ష

*పర్వతగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త*



నాటుదాం ఒక చెట్టు- అమ్మపేరు మీద(ఏక్ పెడ్ మా కే నామ్) కార్యక్రమంలో భాగంగా నేడు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని బుదవారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు మహిళా సంఘాల సభ్యులు, స్కూల్ విద్యార్థులందరితో మొక్కలు నాటించాలని, గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు రెండు గుంతలు ఉండాలని పలు అంశాలపై అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్‌నాయక్, ఎంపివో పి.శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, ఈసీ కే.రాజు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పలువురు ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

*పర్వతగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త*



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పనిచేసి బదిలీపై వెళ్లిన కార్యాలయ సూపరింటెండెంట్, ఆయేషా పర్వీన్, కొంకపాక గ్రామ కార్యదర్శి హుస్సన్, రోల్లపాక గ్రామ కార్యదర్శి చిరంజీవిలకు ఆత్మీయ సత్కారంగా సన్మానం చేశారు. ఎంపిడివో శంకర్‌నాయక్, ఎంపివో పి.శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, ఈసీ రాజు బదిలీపై వెళ్లిన ఉద్యోగులు ఆయేషాపర్వీన్, హుస్సేన్, చిరంజీవి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన మండపం శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం

*భీమదేవరపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*



తెలంగాణలో ప్రసిద్దిగాంచిన వీరభద్ర దేవస్థానంలో జ్ఞాన మండప మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. బుధవారం రోజున వీరభద్ర దేవస్థాన సన్నిధిలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రిగారైన కీర్తిశేషులు పొన్నం సత్తయ్య గౌడ్ ధ్యాన మండప జ్ఞాపకార్ధం నిర్మిస్తామని మంత్రి ప్రభాకర్ తెలిపారు. ఈ నిర్మాణానికి అయ్యే ఖర్చు మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు సోదరులైన పొన్నం అశోక్, పొన్నం రవి, చంద్ర భరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, మాజీ ఎంపిపి అశోక్ నగర్, మాజీ కొత్తకొండ దేవస్థాన చైర్మన్ కొలుగూరి రాజు, ఊస కోయిల ప్రకాశ్, ఆదర రవీందర్, పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్ గౌడ్, డబ్బా శంకర్, పొన్నాల మురళి ముఖ్య ప్రధాన అర్చకులతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




## నేటి నుంచి సిపిఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



భారతకమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలకు చారిత్రక వరంగల్ మహానగరం మరోసారి వేదిక కాబోతున్నది. ఈ నెల 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు హనుమకొండ సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జరుతున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ వేధికగా మూడు రోజుల పాటు ఈ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీడీ రాజా, జాతీయ కార్యదర్శులు డా.కే. నారాయణ, మాజీ ఎంపీ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని శ్రీనివాసరావు హాజరుకాబోతున్నట్లు తెలిపారు.

## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా ఫోటో జర్నలిస్టులకు సన్మానం

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫోటో జర్నలిస్టుల అవార్డులు పొందిన క్లబ్ సభ్యులైన ఐదుగురు ఫోటో జర్నలిస్టులను గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీ ఘనంగ సన్మానించింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మేవుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టులు గోకారపు శ్యాంకుమార్, వీరగోని హరీష్, చేతి శ్రీనివాస్, కుడుతాల రమేష్, మెరుగు ప్రతాప్‌లను క్లబ్ కార్యవర్గం శాలువా కప్పి, దండలు వేసి, మెమోంటోలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, కొడిపెల్లి దుర్గాప్రసాద్‌రావు, అల్లం రాజేష్, వర్మ, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పొడిశెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, జీ.దిలీప్, శ్రీకాంత్ మంచాల రాజు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నివాస సముదాయాన్ని ప్రారంభించిన త్రిపుర గవర్నర్

*పర్వతగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త*

పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ కళాశాలలో ఉపాధ్యాయులు నివాస సముదాయాన్ని వృత్తి విద్యా కోర్సులను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆర్డీఎఫ్ వ్యవస్థాపకులు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు ప్రారంభించారు.



# రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి




**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ములుగు మండల కమిటీ సమావేశం కొర్ర రాజు అధ్యక్షతన బుధవారం జరిగింది. ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్‌కు రైతులతో కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా లో ఎక్కువ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం ఉందని, చాలా మంది రైతాంగానికి ఆకుపత్రాలు గాని పట్టాదారు పాసుపుస్తకాలు గాని లేవని తెలిపారు. ఈ రైతులందరికీ రుణాలు మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని పంట సహాయం కూడా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంకా అనేక మంది రైతాంగానికి పట్టదారు పాసుపుస్తకాలు రాలేదని, ఈ రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ నిధులు ఏమీ అందడంలేదని పట్టాదారు పాసు పుస్తకాలు లేని రైతులను గుర్తించి అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సరైన సాగునీటి వసతులు లేక గోదావరి ప్రాంతమంతా ములుగు జిల్లాను ఆనుకొని గోదావరి జలాలు ములుగు జిల్లా వ్యవసాయ రంగానికి అందడం లేదని గోదావరి జలాలు ములుగు జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండీ. గఫూర్ పాషా, మండల కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్, ఎండీ. సద్ధాం హుస్సేన్, కలువల రవీందర్, గుంజ రమేష్, జన్ను దేవెందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జక్షన్స్ క్లోజ్ చేయని ట్రాన్స్‌కో ఏ.ఈ

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

తాడ్వాయి మండలం విద్యుత్ ఏఈ వేణు కుమార్ మేడారం జాతరకు సంబంధించిన ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జక్షన్స్ క్లోజ్ చేయనట్లు తెలిసింది. 2018 మేడారం జాతర నుండి జూలై 2024 వరకు జరిగిన నాలుగు జాతరలకు చెందిన ఆర్థిక లావాదేవీలను క్లోజ్ చేయకపోవడంతో మేడారం జాతర పనులకు చెందిన నిధుల్లో పెద్ద ఎత్తునే అక్రమాలు జరిగినట్లు తెలుస్తుంది. మేడారం జాతర జరిగే తాడ్వాయి మండల ట్రాన్స్‌కో ఏఈ జాతర పనులకు చెందిన ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జెక్షన్:స్ క్లోజ్ చేయకపోవడంతో పలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు గా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే జాతరలో కోట్లాది రూపాయల విలువ చేసే పనులను కాంట్రాక్టర్ ద్వారా చేపడుతారు. పనులు చేపట్టే సమయంలో పనులకు సంబంధించిన మెటీరియల్‌ను స్టోర్ రూం నుండి డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే సదరు ఏఈ నాలుగు జాతరకు చెందిన వర్క్ ఆర్డర్‌లను క్లోజ్ చేయకపోవడమే గాక ఇనీషియల్ క్యాష్ ట్రాన్‌జక్షన్స్ క్లోజ్ చేయక నిర్లక్ష్యంగా ఉంటున్నారు. కోట్లాది రూపాయలకు చెందిన పనులకు సంబంధించిన క్యాష్ ట్రాన్‌జెక్షన్స్ క్లోజ్ చేయలేదంటే అందులో ఎంత అవినీతి జరిగిందోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా పనుల వర్క్ ఆర్డర్‌కు చెందినవి క్లోజ్ చేయకపోవడం, క్యాష్ ట్రాన్‌జెక్షన్స్ క్లోజ్ చేయకపోతే నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్‌కు పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకూడదు. కానీ మేడారం జాతరలో తాడ్వాయి ట్రాన్స్‌కో ఏఈ నిబంధనలు అతిక్రమించి తన ఇస్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవడంలో ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు వెనుకడుగు వేయడంలో మతలబు ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి ట్రాన్స్ కో ఏఈపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు రుణమాఫీపై బిఆర్ఎస్ పార్టీ ములుగులో ధర్నా

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్



**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాను సారం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న ఉదయం 10 గంటలకు ములుగు మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు బిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ అందలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలని తెలిపారు. రైతులకు పంట రుణమాఫీ చేయాలని, అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం చేపట్టే కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా, మండల నాయకులు, పీఏసీఎస్ చైర్మన్‌లు సింగిల్ విండో చైర్మన్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాలెపు శ్రీనివాస్ కోరారు.

# అయ్యో గట్టమ్మ

### ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్న వృద్ధురాలు

### కన్న కొడుకు పట్టించుకోక చెట్టు కింద జీవనం



**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన కత్తి గట్టమ్మ అనే వృద్ధురాలు 80 ఏళ్ల వయస్సులో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతుంది. వృద్ధురాలు గట్టమ్మకు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. తనకు ఉన్న ఆస్తి మొత్తం ఒక ఎకరం 10 గుంటల భూమి నివాసం ఉండే ఇల్లు ఇంటి స్థలం ప్లాటు, కుల కట్టడిలో ఉన్న రూ. 4 లక్షలు తీసుకొని ఇంటి బయటకు గెంటి వేశారు. నీవు ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోపో అని అనడంతో నిస్సహాయురాలైన గట్టమ్మ చెట్టు కింద అన్న పానీయాలు లేక కాలం వెళ్లదీస్తుంది. వృద్ధురాలు కాలు జారి పడితే కుడికాలు, ప్రక్కటెముకలు విరిగి అవస్థలు పడుతున్నారు. ఇంత దీన స్థితిలో కన్న తల్లి ఉండగా కసాయి కొడుకు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. జన్మనిచ్చిన తల్లి అని కూడా చూడకుండా నానా ఇబ్బందులు పెడుతున్నాడని వృద్ధురాలు నలుగురు బిడ్డలు ఆవేదనతో తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వృద్ధురాలికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఎంప్యానల్‌లను నమోదు చేసిన తర్వాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి




**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఎక్కువ శాతం ఎస్సీ,ఎస్టీ, బీసీలు జనాభా కలిగి నిరుద్యగ శాతం ఎక్కువ ఉన్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. ప్రభుత్వం [illegible] నిర్వహించబడిన వైద్య కళాశాల ఏరియా ఆసుపత్రిలో గిరిజన యూనివర్సిటీ అదే విధంగా పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి మోడల్ స్కూల్ వివిధ శాఖల్లో ఉద్యోగ భర్తీ అధికారులు కావాలని ఒక ఏజెన్సీకి మాత్రమే కేటాయిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఉద్యోగాల భర్తీలో పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయనే అనుమానాలు ఎస్ఎఫ్ఐ వ్యక్తం చేస్తుందని ఆయన పేర్కొన్నాడు. ఉద్యోగ భర్తీలను జిల్లాలో ఉన్న ఏజెన్సీలను అన్నింటిని ఎంప్యానల్ చేసి టెండర్ విధానం ద్వారా భర్తీ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.




# ములుగులో యాంటీ లార్వా మందు స్ప్రే

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ములుగు పంచాయతీ కార్యదర్శి పి. రఘు



**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశం మేరకు ములుగు పట్టణంలో ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందించే దోమల నివారణకై యాంటి లార్వా మందు పవర్ స్ప్రేయర్ ద్వారా ప్రతి ఇంటి ఆవరణలో పిచికారి చేయడం మంగళవారం పంచాయతీ కార్యదర్శి రఘు, సిబ్బంది కలిసి ప్రారంభించారు. ములుగు పట్టణంలోని ప్రతీ వీధిలో ఇట్టి మందును పిచికారి చేసి, ప్రజలకు వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రఘు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజులో కనీసం 10 నిమిషాలు వ్యక్తిగతంగా మరియు పరిసరాలను, దోమలు పెరిగే ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని గ్రామ ప్రజలకు ఆయన సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులైన డెంగ్యు, మలేరియా, ఫైలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు దోమలు కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్‌డు కిచెన్ విధానం పేరుతోనే హరేరామ, హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పాఠశాల వంట కార్మికుల సమస్యలపై బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలంగ్గన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో అనేక పోరాటలు నిర్వహించడం జరితిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము చేపట్టిన ధర్నాలు రాస్తారోకోలకు మద్ధతు తెలిపి, న్యాయబద్ధమైన సమస్యలు అన్న సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చినాక వెంటనే వంట కార్మికులకు నెలకు రూ. 10 వేలు వేతనం అందిస్తామని అన్నారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక దానిక భిన్నంగా గ్రామాలలో రాజకీయ కారణాలతో కార్మికులను తొలగించే పనిలో పడ్డారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న ఇంత వరకు ఇంచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు.

# అందుబాటులో ఎల్లప్పుడు వైద్య సేవలు



**గోవిందరావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలో ప్రజల ఆరోగ్యాలను ఎల్లప్పుడు పరిరక్షిస్తూనే ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉన్నాము అని, గోవిందరావుపేట మండలం వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో డెంగ్యూ, మలేరియా ఎలాంటి కేసులు నమోదు కాలేదని, టైఫాయిడ్ కేసులు రోజు 5 నుండి 6 వరకు మరియు వైరల్ ఫివర్ కేసులు రోజు 10 నుండి 15 మధ్యలో పేషెంట్లు వస్తున్నారని, వీరికి రక్త పరీక్షలు చేసి కావాల్సిన మందులు అందిస్తున్నామని ఆయన అన్నారు. 24 గంటలు మండలంలోని ప్రజలకు మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందుబాటులో ఉంటుందని ప్రజలు ఎల్లవేళలా వైద్యాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# బాలలకి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలి

**బాలల సమస్యలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలి**

**ఎంపీడీవో జవహర్ రెడ్డి**

**గోవిందరావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త :** జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, గోవిందరావుపేట మండలంలో బాలల పరిరక్షణ కమిటీని స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడివో జవహర్ రెడ్డి ఉపన్యాసం చేస్తూ, బాలలకి స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పర్చడం మనందరి బాధ్యత అని, బాలల అందరికి బంగారు భవిష్యత్తును అందించడం, స్నేహపూర్వకమైన స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించడం అందరి ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. బాలల హక్కులను పరిరక్షించడం, బాలలందరూ సరైన విద్యా అవకాశాలను పొందడం మొదలైన వాటిని పర్యవేక్షిస్తూ, గ్రామ స్థాయిలో బాలల హక్కుల కమిటీలను పర్యవేక్షించేందుకు మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమిరెడ్డి మాట్లాడుతూ పిల్లల సమస్యలపైన అందరికీ అవగాహన కలిగి ఉండాలని పిల్లల హక్కుల పరిరక్షణ కోసం మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషించ దగినది అని అన్నారు. అనంతరం సీడీపీవో జి.మల్లీశ్వరి కమిటీ అమూల్యమైన వారసత్వ సంపద అని, వారి హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు మరియు అధికారులందరిపైనా ఉందని అన్నారు. మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో సభ్యులం అందరమూ మండలంలో బాల్య వివాహాలు, బాల



కార్మికులు వంటి బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగకుండా చూస్తామని, గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలతో సమన్వయం చేసుకుంటామని అన్నారు. మండల వైద్యాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ, మండల బాలల పరిరక్షణ కమిటీ యొక్క విధులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, ఉత్తమ బాలల పరిరక్షణ కమిటీ పాటించాల్సిన సూచికలను గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిశోర బాలిక, బాలుడు, వారి యొక్క ఆలోచన విధానాలను, కమిటీ మెంబర్స్‌కి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వారియొక్క సూచనలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బాలల పరిరక్షణ కమిటటీ పదిహేను మంది సభ్యులు ఎంపిడీవో, సిడిపిఓ, మెడికల్ ఆఫీసర్, హెచ్ఎం, యూత్ లీడర్, ఆర్పీ, ఎన్జీవో, అధ్యక్షులు, డిసిపియు సోషల్ వర్కర్ జ్యోతి, నలుగురు కిశోర బాలలు, స్థానిక సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# లవ్వాల గ్రామానికి రోడ్డు వద్దా....?

**పట్టింపు లేకుండా పోయిన ఐటిడిఏ అధికారులు**

**అక్కడి గిరిజనులకు ఎన్నో ఏళ్లగా రోడ్డు కష్టాలు**

**గత ఎస్ఐ కిషోర్ కుమార్ సేవలతో గ్రామస్తులకు బ్రతుకు దెరువు**

**ఇప్పటి వరకు ఆ గ్రామాన్ని ఏ అధికారి సందర్శించలేదు**

**ప్రధాన రోడ్డు నుండి 5 కి. మీటర్లు కాలినడకన వెళ్లాలి**

**తాడ్వాయి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** అదొక కుగ్రామం. రోడ్డు పక్కనే గానీ అడవిలో ఉంటుంది. పస్ర నుండి తాడ్వాయి వెళ్లేదారిలో జలగలంచకు ముందుగా ఉంటుంది. ఈ గ్రామం పేరు లవ్వాల. దీనిని ఐటిడిఏ పీవోగానీ, జిల్లా కలెక్టర్‌గానీ సందర్శించలేదు. వర్షాలకు సాగు చేసిన పంటలే తప్ప గుంతలు, చెరువులు లేక పోవడం ఐ టిడిఏ నిర్లక్ష్యమే అవుతుంది. దేశంలోనే ఏ ఊరు వెళ్లినా గుంతనో, చెరువుతో తవ్వించడం ఉంటుంది. కానీ ఇక్కడ అలాంటివి ఏమీ లేక పోవడం పట్టించుకోవడం అనేది లేదనేది తెలుస్తోంది. 20 ఏళ్ల కిందట తాడ్వాయి ఎస్ఐగా పని చేసిన కిషోర్ కుమార్ పోలీస్ అధికారి దృష్టికి లవ్వాల గిరిజనులు తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించేందుకు మీడియా మిత్రులతో కలిసి లవ్వాల గ్రామాన్ని సందర్శించారు. విషయం తెలుసుకొని గ్రామానికి పై భాగాన నీళ్ల ఒర్రె పారుతుంది. పై అధికారుల అనుమతితో ఈ ఒర్రెపై చె క్ డ్యామ్ నిర్మించారు.



దీంతో పంట పొలాలకు సాగు నీరు అందుతుంది. ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతంఏర్పాటు చేయించారు. ఇంతలో ఆపోలీస్ అధికారి బధిలీ అయ్యారు. రోడ్డు సమస్య తీరకుండానే మిగిలిపోయిందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై రాళ్లు కొట్టుకు పోయిన గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కురిస్తే ఆ గుంతల్లో నీరు నిలుస్తున్నాయి. వరద మయంగా మారుతుంది. గ్రామస్తులు కాలినడకన వెళ్తున్నారు. దీంతో నరక యాతన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గానీ, ఐటిడిఏ పీవో కానీ ఏనాడు లవ్వాల గ్రామాన్ని సందర్శించి పట్టించుకోలేదు. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ లవ్వాల గ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు, రైతులు, మహిళలు, యువకులు కోరుతున్నారు.

# కోతుల నివారణకు రాధా స్టీల్స్ సహాయం

*మంగపేట ఆగష్టు21, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో కోతులు ఎక్కువగా ఉనాన్యని గ్రామస్తులపై నిత్యం దాడులు చేసి కరుస్తున్నాయని దీనితో రోడ్ల మీద, గల్లీల్లో తిరగాలంటేనే గ్రామస్తులు భయాంధోళనలకు గురవుతున్నారు. దీనితో గ్రామంలో కోతుల నివారణకు కమిటీని వేసి కోతులను పడుతున్నారు. ఈక్రమంలో గ్రామంలో చందాలు వసూళ్ళు చేస్తున్నారు. అందులో బాగంగానే బిల్ట్ స్క్రాప్ కాంట్రాక్ట్ రాధా స్టీల్స్ మేనేజర్ అశ్విన్‌కుమార్‌ను స oప్రదించగా సంస్థ నుండి రూపాయలు 20వేలు కమిటీకి అందించారు. హైద్రాబాద్‌కు చెందిన ఆధా స్టీల్స్ సంస్థ వారు మంగపేట మండలంలోని కమలాపురంలోని పేదలకు, ఆలయాలు సీతారామ చంద్రస్వామి ఆలయం, శ్రీశిర్డి సాయిబాబా ఆలయంలో నిత్య అన్నధాన కార్యక్రమాలకు బారీ ఆర్థిక సహాయంతో పాటు ఆలయం ఆవరణలో కోతులు, కుక్కలు, దోంగలు రాకుండా నివారణకు గోడలకు ఎలక్ట్రికల్ వైర్ ఏర్పాటుకు నిధులు ఇచ్చినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. బిల్ట్ ఫాక్టరీలో స్క్రాప్ కాంట్రాక్ట్ తీసుకున్న రాధాస్టీల్స్ సంస్థ గ్రామంలో అనేక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కమలాపురం గ్రామ పెద్దలు చింతా పున్నారావు, మునిగాల రాకేష్, బట్టరుశెట్టి గౌతం, సిద్దాబత్తుల జగదీష్, సాంబిరెడ్డి, సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, తుక్కాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మంగపేట పోలీస్ ఆధ్వర్యంలో క్రీడలు

**యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి**

**బహుమతులు అందించిన సిఐ, ఎస్ఐ**

**మంగపేట ఆగష్టు21, ప్రభాతవార్త** మంగపేట పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో ప్రతిభ కనబర్చి గెలుపొందిన ప్రధమ బహుమతిని చింతగుంట గ్రామ క్రీడాకారులు, ద్వితీయ బహుమతి రాజుపేట క్రీడాకారులు గెలుపొందారు. ఈక్రీడలకు ముఖ్య అతిధిగా ఏటూర్ నాగారం సీఐ శ్రీనివాస్ హాజరై బహుమతులు అందించారు. అనంతరం సిఐ సేకోట్ డ్రగ్ స్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి యువత డ్రగ్స్ బారిన పడ వద్దని డ్రగ్స్ గురించి సమాచారాన్ని అందించాలని అందించిన వారికి నగదు పారితోషకం ఇస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని సెప్టెంబర్ 8వ తేదీ అడ్మిషన్లకు ఆఖరు గడువని ఏటూర్‌నాగారం జెడ్పిహెచ్ఎస్ కో ఆర్డినేటర్ వాసం సాంబశివరావు, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పోదెం సమ్మయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ప్రవేశం పొందగోరు విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. వివరాలకు సెల్: 9491823397 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ సీసీ కెమెరాలు బహుకరణ

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:*



ఏటూర్‌నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు దొంగల భారీ నుండి భద్రత, సురక్షితంగా ఉండాలనే సంకల్పంతో సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రూ. 55 వేలు విలువగల సీసీ కెమెరాలను ఆ సంస్థ అధ్యక్షులు వంగరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి మనోజ్‌లు స్థానిక ఎస్ఐ తాజుద్దీన్‌కు అందజేయడం జరిగింది. ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ సంఘ విద్రోహశక్తులు, దొంగలను అరికట్టేందుకు ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాలు 100 మంది పోలీసులతో సమానమని, దొంగతాలు నిర్మూలించడంలో ఈ సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇళ్ల వద్ద, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏటూర్‌నాగారం, సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే దివ్యాంగులు ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పసర నాగారం గ్రామ పంచాయతి**

**గోవిందరావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త :**మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ములుగు జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల కొరకు ఈ నెల 22 గురువారం తేదీన ఆలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల అబ్దిదారుల ఎంపిక నమోదు శిబిరం పసరనాగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం, ఉదయం 10.00 గం॥ల నుంచి ఐదు గంట వరకు ఉంటుందని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటి జోహార్ రెడ్డి అన్నారు. ఈ ఎంపిక మరియు నమోదు శిబిరానికి హాజరులైన దివ్యాంగులు ధ్రువ పత్రాలతో శిబిరానికి 1. మూడు పాస్ ఫోటోలు, 2. సదరన్ సర్టిఫికెట్, 3. ఆధార్ కార్డు కాపీలు, 4. ఆదాయ ధ్రువీకరణ పత్రం, 5. యుడిఐడి కార్డు సదరం సర్టిఫికెట్స్, జిరాక్స్ నకలు కాలపీలతో హాజరు కాగలరని, ఈ అవకాశాన్ని గోవిందరావుపేట మండల దివ్యాంగులు వినియోగించుకోవలసినదిగా గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటటి జవహార్ రెడ్డి, డిసబిలిటీ మానిటరింగ్ కమిటీ ప్రెసిడెంట్ ములుగు జిల్లా పెద్దబోయిన శ్రీనివాస్ తెలియజేశారు.



# దోమల మందు పిచికారి

## పెద్దకాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క
## వరి పొలాలు ఎండుతున్నాయని ఆయకట్టు రైతుల ఆందోళన







**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మాదన్నపేట చెరువు నుంచి వరి పొలాలకు సాగునీరు అందించే పెద్ద కాలువ గుర్రపు డెక్కతో పాటు, చెత్తాచెదారంతో నిండుకుపోయి వరి పొలాలు సాగునీరందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాదన్నపేట పెద్ద చెరువు నుంచి నర్సంపేట మల్లంపల్లి రోడ్డు, అంగడి ఏరియా నుంచి వరంగల్ రోడ్డు మీదుగా నెక్కొండ రోడ్డు నుంచి ద్వారకపేట ఫిల్టర్‌బెడ్ ఏరియాలో ఉన్న పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ సంవత్సరం వచ్చిపోయే వర్షాలకు రైతులకు వరినాట్లు వేశారు. కాగా ఫిల్టర్ బెడ్ సమీపంలో ఉన్న పాయకాలువ ఆయకట్టు సుమారు వెయ్యి ఎకరాలు సాగవుతుంది. మాదన్నపేట చెరువు మత్తడి పడినప్పటికి కాలువ ద్వారా నీరందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాదన్నపేట చెరువు నుంచి పాయకాలువ ఆయకట్టు వరకు సుమారు ఏడు కిలో మీటర్ల పైన్నే ఈ కాలువ ఉంటుంది. ప్రతీ సంవత్సరం కాలువ నుండి గుర్రపు డెక్క పేరుకుపోవడంతో సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలువ నర్సంపేట పట్టణాన్ని ఆనుకొని ఇండ్ల సమీపం నుంచి పోవడం వల్ల కొంత మంది కాలువను ఆక్రమించుకొని ప్రహారీ గోడలు నిర్మించడం మరుగుదొడ్లను నిర్మించారు. కాలువ అక్రమణకు గురవుతున్నప్పటికి మున్సిపల్ అధికారులు కానీ, నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనికి తోడు వరి పంటకు స్వచ్ఛమైన చెరువు నీరు సాగుకు పోవాల్సి ఉండగా ఈ నీటిలో కాలువకు ఆనుకొని కట్టుకున్న ఆవాస ప్రాంతాల వారు మురికి నీటిని వదులుతున్నారు. ప్రతీ సంవత్సరం రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఈ సంవత్సరం పంట ప్రారంభంలోనే ఇన్ని కష్టాలు వస్తే చేతికందే వరకు ఎంతో ఇబ్బంది పరిస్థితి ఏర్పడుతుంది. బుదవారం రైతులు నెక్కొండ రోడ్డులో ఉన్న కాలువ వద్ద తమ ఆవేదనను ప్రభాతవార్తకు వినిపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయకట్టు రైతుల బాదను అర్థం చేసుకోవలని రైతులు నాడెం సుధాకర్, నాడెం సాంబయ్య, నాడెం స్వామి, మేకల సాంబయ్య, పాలడుగుల జనార్ధన్, బొంత కృష్ణలు కోరుతున్నారు. కాలువకు శాశ్వత మరమ్మత్తుల కోసం సీసీతో నిర్మించి రివిట్మెంట్ చేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న కాలువకు అనుసంధానంగా సల్లేజ్ డ్రైన్ నిర్మించాలన్నారు. అదేవిధంగా కాలువలోకి వచ్చే మురికి నీటిని శుద్ధి చేసేందుకు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే కాలువ మరమ్మత్తులను పట్టించుకోలేదని ఇప్పటికైనా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాకాయల ఆయకట్టు రైతులను ఏవిధంగానైతే ఆదుకున్నాడో పాయకాలువ ఆయకట్టు రైతులను కూడా ఆదుకోవాలని కోరారు. ఒక వేళ పరిస్థితి ఇదే విధంగా ఉంటే పాయకాల్వ కిందనే వెయ్యి ఎకరాల పంట చేతికి అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కష్టాలను మరిచి అందరితో స్నేహాభావంగా ఉండాలి

## జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత



**జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

వృద్ధాశ్రమంలో అందరూ కూడా కష్టాలను మరిచి అందరితో స్నేహాభావంగా ఉండాలని జనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ ఆదేశానుసారం బుధవారం జనగామ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జనగామలోని రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంను జనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత సందర్శించారు. ఈసందర్భంగా సుచరిత మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఒకరినొకరు కలిసి ఉండాలని, మీకు వచ్చిన విద్యను ఒకరినొకరు నేర్చుకోవాలని, ఎప్పుడూ మీరు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకోకుండా అందరితో కలిసి స్నేహాభావంగా ఉండాలని సూచించారు. జీవితంపై విరక్తిని పెంచుకోవద్దని సూచించారు. తోటి వృద్ధులతో సరదాగా ఉండాలన్నారు. అనంతరం వృద్ధులతో మాట్లాడి వారి వ్యక్తిగత ఆరోగ్య స్థితిగతులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఓల్డ్ ఏజ్ హోంను నిర్వహిస్తున్న ప్రెసిడెంట్ లక్ష్మణ్‌కు వృద్ధులు, అనాథ పిల్లలతో వారానికి ఒకసారైనా మమేకమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ టి.లక్ష్మణ్; చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు రాగల్ల శ్రీహరి, ఎట్టబోయిన జోష్న, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాలను రికవరీ చేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**

స్త్రీ నిధి రుణాలను యాబైశాతం రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మండలసమాఖ్య అధ్యక్షులు ఏపీఎంలతోస్త్రీ నిధి జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 12మండలాల వారీగా మొత్తం టీఎల్ఎఫ్‌లు ఒకటి ఎస్ఎల్ఎఫ్‌లు 36కాగా, సెర్ఫ్ కింద వీఓలు 466మంది ఉన్నారన్నారు. మహిళా శక్తి పథకం కింద కొత్త ఎంటర్ప్రైజ్‌లకు స్త్రీనిధి అధిక రుణాలను నిబంధనల మేరకు మంజూరు చేయాలన్నారు. క్రెడిట్ ప్లాన్‌పెంచాలన్నారు. తక్కువశాతం స్త్రీ నిధి రుణాల రికవరీ ఉన్న మండలాలు తప్పనిసరిగా 50శాతం రికవరీకి చేరుకోవాలని సూచించారు.అలాగే 33 నుంచి 55శాతం రుణాల రికవరీ ఉన్న మండలాలు 85శాతం రుణాల రికవరీ సాధించాలని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబరు 10నుంచి 15లోపు పూర్తవ్వాలని పేర్కొన్నారు. అదే విధంగా పెండింగ్ రుణాల రికవరీకి విజిట్‌యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి పరిష్కరించాలన్నారు. ప్రతీ వో ప్రణాళికాబద్దంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే స్త్రీనిధి రుణాల రికవరీ సరిగా చేయకుండా క్రెడిట్ ప్లాన్ రుణాలను మంజూరు చేయకపోయినా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురిచేసినా అటువంటి వీఓఏలను తొలగిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. అంతకుముందు మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలతో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు. అనంతరం సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడి వారికి తగిన సూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఏ వసంత, డీపీవో స్వరూప, డీఏవో వినోద్‌కుమార్, డీవీహెచ్ఓఎస్ఎల్ మనోహర్, అడిషనల్ డీఆర్‌డీఏ (సెర్ఫ్) శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రుల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష



**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేసుకొని ఆ వివరాలను గ్రూపులో అప్డేట్ చేయవలసిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆసుపత్రుల సూపర్డెంట్‌లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆసుపత్రుల నిర్వాహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో బెడ్లకు నెంబర్లు, వార్డులకు నెంబర్లు వేసి పేషంట్ల వివరాలను ఆసుపత్రి ముందు బోర్డులపై ప్రదర్శించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో త్రాగునీరు, శానిటేషన్, విద్యుత్తు, జనరేటర్లు, ప్లంబింగ్, డిజిల్ వాడకం, శివరేజి సంబంధించిన రిజిస్టర్లను నిర్వహించాలని, వాటిని ఆసుపత్రి సూపర్డెంట్లు ప్రతి రోజు లేదా రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో వార్డులలో ఉన్నలైట్లు, ఫ్యాన్లు ఇతర మరమ్మత్తుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే నిధులు సక్రమంగా వినియోగించాలని, మంజరైన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీలో నమోదైన జబ్బుల వివరాల లీస్టులను ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. టిబి ఆసుపత్రికి అంబులెన్స్ కోరకు ప్రతిపాధనలు పంపించాల్సిందిగా కోరారు. పేషెంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారిని ఓపికతో పరీక్షించాలని సూచించారు. ఆసుపత్రులలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవలసిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్, డిఎంహెచ్వో, డా.లలిత, ఆసుపత్రి సూపర్డేంట్లు అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే భూసేకరణలో వేగం పెంచాలి...



**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి**

నేషనల్ హైవే భూసేకరణలో వేగం పెంచాలని ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ దాసరి హరిచెందన అన్నారు. బుధవారం డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులను సంబందించి భూసేకరణ పనుల పురోగతి గురించి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు ఐడిఓసి కార్యలయం నుండి జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ పాల్గొన్నారు.



ఈ కాన్సరెన్స్‌లో ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ దాసరి హరిచెందన మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని రైతులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణకు జిల్లాలోని మూడు మండలాల పరిధిలోని 14 గ్రామాల రైతులకు సంబందించిన 130.5 హెక్టార్ల వీస్తీర్ణం అవసరం ఉందని, భూసేకరణ జరుపుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకు భూసేకరణకు సంబంధించి రైతులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించడం జరిగిందని రిజిస్ట్రేషన్ ధరకు రెండు రెట్లు ఎక్కువ ఇవ్వడానికి అవార్డు జారీ చేస్తే రైతులు ఒప్పుకోలేదని రైతులతో నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కూడా పాల్గొని రైతులకు న్యాయం చేయాలని కోరారని పేర్కొన్నారు. మరొకసారి రైతులతో సమావేశం నిర్వహించి భూసేకరణ పనులను పూర్తి చేస్తామని కలెక్టరన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టరన వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ వసంత, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.




# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

## ఆశించిన వసూళ్లు జరగలేదని అసంతృప్తి
## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ నగరంలో పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో పన్ను వసూళ్లపై వార్డు ఆఫీసర్‌లు, ఆర్ఐలతో సమీక్షించారు.

**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...**

ఆర్థిక సంవత్సరం మొదలైన 5 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం 30.12% మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని, ఆశించిన పురోగతి లేదని, డిమాండ్‌కు తగ్గ వసూళ్లు జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డు ఆఫీసర్‌లకు వారికి కేటాయించిన ఏరియాపై కనీస పరిజ్ఞానం అవసరం అని ఒక్కో వార్డు ఆఫీసర్‌కు వారికి ఉన్న డిమాండ్_ప్రకారం ప్రతినెల కనీసం 5-10 లక్షల వసూలు లక్ష్యం నిర్దేశించినట్లు 15 మంది వార్డు ఆఫీసర్‌లు గత కొన్ని రోజులుగా ఎలాంటి వసూళ్లు జరుపలేదని ఇలాంటి ఘటనలు పునరావృతం ఐతే కఠిన చర్యలు తప్పవని నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకపోతే వారిని స్థానచలనం చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఐలు, ఆర్ఓలు పన్ను వసూళ్లు చేపట్టేలా వార్డు ఆఫీసర్‌లను ప్రోత్సహించాలని ఈ సదర్భంగా కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనరున్ల కృష్ణా రెడ్డి, రవీందర్ పన్నుల అధికారి బిరు శ్రీనివాస్, ఆర్వోలు యూసుఫుద్దీన్, శ్రీనివాస్, సుదర్శన్, షెమజాది బేగం తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

## డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ



**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** ఇటీవల వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున కాలానుగుణంగా సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు.

బుధవారం కాశిబుగ్గ దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన మలేరియ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ నిర్వహించిన వైద్య శిభిరాన్ని సందర్శించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నమోదు అవుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి దోమల ద్వారా నీటటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలనని అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో నీటి నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల నివారణ మందు పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు జిల్లాలో అదుపులోనే ఉన్నాయని, ప్రజలు వ్యాధుల పట్ల భయభ్రాంతులకు గురికాకుండా జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా నమోదైన మలేరియా వ్యాదిగ్రసఉ్తని ఇంటి చుట్టుప్రక్కల అల్ఫా సైఫర్మెత్రిన్ అనే దోమల నివవారణ మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ భరత్, ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు అజయ్, విజయేంద్ర కుమార్, హెల్త్ సూపర్వైజరున్ల సదానందం, మధుకర్, సీఓ జన్ను కోర్నెల్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త**

బుధవారం హనుమకొండ అశోక్‌కాలనీలో నిర్మించిన గిరిజన కళాశాల బాలుర వసతి గృహాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యాతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ వసతి గృహంలో 250 మంది బాలురకు వసతి కల్పించారు. ఈ వసతి గృహ నిర్మాణ వ్యయం రూ.2.15 కోట్ల రూపాయలు, ఈ వసతి గృహంలో కలిపి హనుమకొండలో ఆరు గిరిజన వసతి గృహాలు బాలురకు 4 బాలికలకు, 2 ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమలత, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బల్దియా కమిషనర్‌ను కలిసిన కార్పోరేటర్లు

## స్థానిక సమస్యలపై వినతిపత్రం



**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో డివిజన్ల వారీగా నెలకొన్న పలు సమస్యలపై బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖాడెను వారి కార్యాలయంలో కలిసిన కార్పొరేటర్లు ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో ఆయా అభివృద్ధి పనుల టెండరున్ల పూర్తయిన పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే కొత్త వాటికి టెండర్లకు ఆహ్వానించాలని వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ పుర్కాన్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు కార్పొరేటర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ ప్రత్యేక నిధులతో అత్యవసర పనులను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి సురేష్ జోషి, ముష్కమల్ల అరుణ సుధాకర్, పోశాల పద్మ, సోమిశెట్టి ప్రవీణ్, వస్కుల బాబు, బాలిన సురేష్, ఓనీ స్వర్ణలత భాస్కర్ ఉన్నారు.

# భూ క్రమబద్దీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే



**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** భూ క్రమబద్దీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని చింతగట్టు, భీమారం ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక, ఇరిగేషన్ విభాగాల అధికారులు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణను సంబంధించి నమోదు చేస్తున్న భూమి, ప్లాట్‌ల వివరాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించచి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ :**

రాష్ట్ర నరపభుత్వం రూపొందించిన యాప్‌లో క్రమబద్దీకరణ చేయు భూముల, ప్లాట్‌ల వివరాలు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ వివరాల నమోదు సమయంలో ప్రభుత్వ భూములకు నష్టం కలగకుండా, నీటటి వనరులు కాలువలు, చెరువుల ఆక్రమణలకు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్కూటీని కట్టుదిట్టంగా నిర్వహించి సకాలంలో క్రమబద్దీకరణ పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు సంబంధిత ధ్రువపత్రాలు లేనిచో సంబంధిత దరఖాస్తుదారుని నుండి సేకరించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీంద్ర రెడ్డికర్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, రజిత ఈర్షద్, టిపిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో...వైరల్ జ్వరాలు

## కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలో వైరల్ జ్వరాల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంటున్నది. చికిత్స కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు జనం క్యూ కడుతున్నారు. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులతో భాధపడుతున్న జనం కనీసం వారం రోజుల పాటు ఈ వైరల్ జ్వరాలతో పోరాడుతున్నారు. గ్రామాలలో విజృంభిస్తున్న వైరల్ జ్వరాల నివారణకు ఇప్పటికే గత నెల రోజులుగా పిహెచ్‌సిల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలందిస్తున్నప్పటికీ జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ఈ ప్రాంత ఎజెన్సీ మండలాలకు సంబంధించి ఏకైక దిక్కుగా ఉన్న గూడూరులోని సిహెచ్‌సికి నిత్యం వచ్చే జ్వర పీడితుల సంఖ్య కూడా భారీగానే ఉంటున్నది. పేరుకు పెద్దాసుపత్రిగా ఉన్నా బెడ్స్ సంఖ్య తక్కువగా ఉండడంతో ఒక్కోసారి ఒక్కొక్క బెడ్‌కు ఇద్దరి చొప్పున పేషంట్లను పడుకోబెట్టి వైద్యం అందించాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి. ఎపడమిక్ సీజన్ ప్రారంభమైన తర్వాత సాధారణ ఇన్ పేషంట్ విభాగంతో పాటు కోవిడ్ వార్డు, ఐసియు వార్డులను కూడా చికిత్స కోసం ఉపయోగిస్తున్నారు. పేషంట్ల సంఖ్య అధికంగా ఉంటున్న క్రమంలో ప్రత్యామ్నాయంగా వైద్యులు ఈ ఏర్పాట్లకు చర్యలు చేపట్టారు. గూడూరు సిహెచ్‌సికి ఈ మధ్యకాలంలో ప్రతి నిత్యం 300 వందలకు పైగానే ఓపి ఉంటున్నట్లు తెలిసింది. ఇందులో తొంబైశాతం మంది గూడూరు మండలానికి చెందిన వారే ఉంటుండగా మిగిలిన పదిశాతం పక్క మండలాల నుండి వైద్యం కోసం వస్తున్నట్లు తెలిసింది. ఇక మండలంలో అయోధ్యాపురం, తీగలవేణిల్లో నిర్వహిస్తున్న పిహెచ్‌సిలకు కూడా జ్వర పీడితుల తాకిడీ ఈ మధ్యకాలంలో పెరిగినట్లు సంబంధిత వైద్యాధికారులు చెపుతున్నారు. అయోధ్యాపురం పిహెచ్‌సికి నిత్యం వంద మంది ఓపికి వస్తున్నట్లు చెపుతుండగా దీని పరిధిలోని 12 సబ్‌సెంటర్ల వ్యాప్తంగా కనిష్టంగా 120 మంది ఓపికి వస్తున్నట్లు సమాచారం. ఒక బుధవారం రోజే ఈ పిహెచ్‌సి పరిధిలో 365 మంది వైద్యం కొరకు రాగా అందులో 150 మందికి పైచిలుకు జ్వర పీడితులే ఉన్నట్లు తెలిసింది. సిహెచ్‌సికి వస్తున్న జ్వర పీడితుల్లో వైరల్ ఫీవర్స్‌తో భాధపడుతున్నవారే ఎక్కువగా ఉంటుండగా వారికి రక్త పరీక్షలు నిర్వహించి జ్వర తీవ్రతను బట్టి ఇన్‌పేషంట్లుగా ఉంచుతున్నట్లు తెలిసింది. చికిత్స ఇస్తున్నప్పటికీ రోజుల తరబడిగా జ్వరం తగ్గకుండా ఉన్న వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జ్వరాల బారిన పడుతున్న జనానికి ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు క్లినిక్‌ల ద్వారా వైద్యం అందిస్తున్న క్రమంలో చికిత్స కొరకు వస్తున్న వారీ రద్దీ పెరుగున్నది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులను ఆదుకునేందుకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచి తక్షణ వైద్య సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు.



## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో లక్షపుష్పార్చన

*జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని బుధవారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాత కు అంత్యంత వైభవోపేతంగా 21వివిధ రకాల పుష్పాలతో లక్షపుష్పార్చన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య తెలిపారు. అదేవిధంగా సామూహిక కుంకుమార్చన, అన్నప్రసాద వినియోగ కార్యక్రమాలను కూడా భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా అనేకమంది భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్దలతో దర్శించుకున్నారన్నారు. అదేవిధంగా వాసవిమాత ట్రస్టు యొక్క నూతన భవనం గృహ ప్రవేశ కార్యక్రమంకూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు గోపయ్యతోపాటు బుద్దరమేష్, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, బిజ్జాల నవీన్‌కుమార్, జైన రమేష్, అయిత శ్రీనివాస్, అరుగుల శ్రీనివాస్, రామిని రాజేశ్వర్, పుల్లూరిశ్రీనివాస్, పజ్జూరి జయహరి, గట్టు వెంకటేశ్వర్లు, యాంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు వితరణ

*రఘునాథపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికిచెందిన రేగుల అనసూర్యమ్మ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు క్రీడా పరికరాలను అందచేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రేగుల అనసూర్యమ్మ, కృష్ణారెడ్డిల కుమారులు సంవత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, స్వామిరెడ్డి, నగేష్‌రెడ్డిలు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తమ గ్రామంలోని పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికోసం తమవంతు సహాయ సహకారాలు అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాధవి, మధు, మాజీ ఉపసర్పంచ్ గంపకుమార్, ప్రధానోపాధ్యాయులు గౌరీశ్వరి, ఉపాధ్యాయులు నర్సింహులు, కార్యదర్శిలు సంపత్, గుంటి సందీప్, కారోబార్ అఖిల్, అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత, గ్రామ పెద్దలు సోమయ్య యాదగిరి పాల్గొన్నారు.

## రేపు ధరణి సమస్యల పరిష్కారానికి ఆర్ఓఆర్ చట్టంపై చర్చ

*జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :*

ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకవస్తున్న నూతన ఆర్ఓఆర్ చట్టం -2024పై సూచనలు, సలహాలు చర్చించేందుకు ఈనెల 23(శుక్రవారం) సాయంత్రం 3గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో చర్చించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాలోని రైతు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఈ చట్టంపై అవగాహన కలిగిన ఎవరైనా నూతన ఆర్ఓఆర్ చట్టం-2024పై మీ సలహాలు సూచనలు చర్చించేందుకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నూతన ఆర్ఓఆర్ చట్టం అంశాలు తప్ప ఇతర అంశాలను చర్చించకూడదని తెలిపారు.

## కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



కొన్నె గ్రామంలో తాడిచెట్టు డేవిడ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కోడూరు శివకుమార్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా డేవిడ్ అంత్యక్రియలకు రూ. 5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మల్లె సిద్దిరాములు, చెవిటి శ్రీకాంత్, ఉప్పరి రఘుపతి, సత్తయ్య, యాదగిరి, భాస్కర్, సుధాకర్, రామయ్య, నాగులు, ఐలయ్య, జగతి, భిక్షపతి పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు

*పాలకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రం చెన్నూరు పాఠశాలలో రాష్ట్రంలో విద్యారంగంలో ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీలతో పాఠశాలలు పరిపుష్టం అయ్యాయని, ఐతే పరిష్కరించాల్సిన పెండింగ్ సమస్యల మీద సత్వరం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పి. చంద్రశేఖర్ రావు అన్నారు. మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం పర్యటించారు. ఈసందర్భంగా పలు పాఠశాలలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యారంగంలో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ అయినప్పటికీ పాఠశాలలు ఇంకా అనేక సమస్యలతో కునారిల్లుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన సీఎం ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీల మేరకు సర్వీస్ పర్సన్ నియామకాలు, ఉచిత విద్యుత్ సౌకర్యం వంటి అంశాలపై నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. సెక్రటరీ ప్రొఫెసర్లనుంచి మండల విద్యాశాఖాధికారి పోస్టుల వరకు పదోన్నతులు ద్వారా భర్తీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉప విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు వంటి పోస్టులు భర్తీచేసినప్పుడే పాఠశాలల పర్యవేక్షణ సక్రమంగా జరుగుతుందని చంద్రశేఖర్ రావు అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్, ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి హేమలత, జిల్లా కార్యదర్శులు చిక్కుడు శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, జ్యోతిశ్రీహరి, మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్; నాయకులు తాళ్లపల్లి నీలకంఠం, యాకయ్య, కూటికంటి శ్రీనివాస్, సరస్వతి పాల్గొన్నారు.

## వ్యాపార వృత్తికి దూరమవుతున్న ఆర్యవైశ్యులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



ఆర్యవైశ్యులు వ్యాపార వృత్తికి దూరమవుతున్నారని వరంగల్, స్టేట్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ పెద్ది వెంకటేశం అన్నారు. వాసవిక్లబ్ వరంగల్ ఇన్‌చార్జి అధ్యక్షులు తోట మార్కండేయ అధ్యక్షతన బుధవారం పిన్నవరి వీధిలోని క్లబ్‌కార్యాలయ ప్రాంగణంలో నిరుపేద వృద్ధులకు ఇచ్చే నెలవారి పెన్షన్ పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొని క్లబ్ సభ్యులనుద్దేశించి మాట్లాడారు. సరళీకృత ఆర్థిక విధానాలు, ఆర్థిక సంస్కరణల ప్రారంభం తరువాత చాలామంది ఆర్యవైశ్యులు తమ సాంప్రదాయ ప్రధాన వృత్తి వ్యాపారంను వదిలి ఇతర రంగాల్లో స్థిరపడ్డారన్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా విద్య సేవా రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాల్లో స్థిర పడుతున్నారన్నారు. ఆర్యవైశ్యులు ఉద్యోగాలను, ఉపాధిని ఇచ్చే వ్యాపారం, వాణిజ్యరంగాలను వదిలి ఇతర రంగాలకు మరలడం ఒకింత శోచనీయం అన్నారు. సేవలలో ఆర్యవైశ్యులు ముందుండడం సమాజ అభివృద్ధిలో తమవంతు సహాయం అందించడం ఆర్యవైశ్యులకు పుట్టకతో స్వతహాగా వచ్చిన గొప్ప లక్షణం అన్నారు. క్లబ్‌సెక్రటరీ పల్లెర్ల వీరన్న మాట్లాడుతూ ప్రతీ నెలా 15మంది పేదలకు రూ. 300చొప్పున జనవరి నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని డిసెంబరు నెలాఖరు వరకు నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ సెప్టెంబరు నెలలో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్‌కు నిర్దేశనం చేశారు. గుమ్మడవెల్లి సత్యనారాయణ, పుల్లూరు కిషోర్, వాసుదేవులు, సుధాకర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## గిరిజన హక్కులకై పోరాటం చేయాలి

*కురవి, ఆగస్టు21, ప్రభాతవార్త*



గిరిజన ఉద్యోగులు గిరిజనుల హక్కులకై పోరాటాలు చేయాలని గిరిజన సంఘం నాయకులు కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం బానోత్ దేవనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అధికారులు పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను విచారణ చేయకుండా సస్పెండ్ చేయగా గిరిజన సంఘం చొరవతో జిల్లా కలెక్టర్, డిపిఓలకు రమేష్‌కి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగిందన్నారు. స్పందించి రమేష్‌ను విదుల్లోకి తీసుకున్నందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సీతారాంనాయక్, రాందాస్‌నాయక్, మున్నినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు

*చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త*



పట్టణం లోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బుదవారం బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందుకు ముఖ్య అతిథి కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వీ. జానకి, వివిధ విభాగాల అధిపతులు జోతిప్రజ్వలన చేసి బిటెక్ మొదటి సంవత్సరంలోకి ప్రవేశం పొందిన సుమారు 600 మంది విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ప్రతిభను కనబర్చితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, చదువుకు పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడరంగంలో కూడా రాణించాలని తెలిపారు. ప్రపంచంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన టెక్నాలజీని పెంపొందించుకుంటూ ఎంచుకున్న రంగాల్లో రాణించాలన్నారు. అకాడమిక్ రూల్స్ రెగ్యూలేషన్స్ పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా కళాశాల కంట్రోల్ ఆఫ్ ఎక్సమినేషన్ డా. పుణ్ణమ్‌చందర్, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అండ్ సీఎస్ఈ విభాగ అధిపతి పీ. శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ అండ్ ఈసీఈ విభాగ అధిపతి హమీద్‌పాషా, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. శ్రీరామ్, విభాగ అధిపతులు డా. ఆర్. వరుణ్, డా. జీ. రామకృష్ణరెడ్డి, అనిల్, జవహార్, సంధాని, విష్ణు, వివిధ విభాగ అధ్యాపక బృందం నూతన విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రింకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలి

*మరిపెడ, ఆగస్టు21, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణపై పునసమీక్షించి సుప్రింకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో రాష్ట్ర మాలమహానాడు పిలుపు మేరకు అన్ని దుకాణాలను పాక్షికంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రధాని మోడి ఒక కుటుంబంలాగా ఉన్న మాల మాదిగలలో విబేదాలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం కులచిచ్చు పెట్టడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వెంకటమల్లు, రమేష్, ఉప్పలయ్య, శ్రీను, శ్రీకాంత్, వినయ్‌కుమార్, చిన్న, సంజీవ, వీరన్న, మురళి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## భయపెడుతున్న వీదికుక్కలు

*బయ్యారం, ఆగస్టు21, ప్రభాతవార్త*



వీధి కుక్కలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు, ఎక్కడ, ఎవరిమీద దాడి చేస్తాయో ఊహకందని పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని గంధంపల్లి గ్రామంలో వీది కుక్క బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి యూసఫ్ ఇంట్లోకి వచ్చిన కుక్క అతని చిన్న కుమారుని గొంతు పట్టింది. గమనించిన తండ్రి కుక్కను లాగేయగా తిరిగి కుక్క యూసఫ్ కాళ్లపై కరిచింది. స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అత్యాచార నింధితులను కఠినంగా శిక్షించాలి

నర్సంపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త

కలకత్తాలోని ఆర్జీకర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని ఆగస్టు 9వ తేదిన అత్యంత దారుణంగా హింసించి అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అద్యక్షులు మోడెం మల్లేషం డిమాండ్ చేశారు. నర్సంపేటలోని ఏఐఎఫ్‌టియు న్యూ అనుబంధ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థిని 36 గంటల పాటు డ్యూటీ చేసి, అర్ధరాత్రి 2గంటలకు భోజనం చేసి విశ్రాంతి కోసం వెళ్లిన ఆమెపై హాస్పిటల్ ఆవరణంలో



సెమినార్ హాల్లోనే ఈ ఘోరమైన దురాగానికి పాల్పడ్డారంటే మహిళల భద్రత ఎంత ప్రశ్నార్థకంగా ఉందో అర్థమవుతుంది నిరంతరం ప్రమాదాలు ఎలాంటి రక్షణ లేని వాతావరణం మధ్య మహిళలు పనిచేస్తున్న కఠిన వాస్తవంతో పాటు, మహిళలకు ఎలాంటి రక్షణా కల్పించలేని పాలకులు అధికార యంత్రాంగం యొక్క ఘోరవైఫల్యం మరోసారి వెల్లడైందన్నారు. వెంటనే కఠినమైన చర్యలు అమలు చేసి మహిళలకు భద్రత కల్పించాల్సిన అవసరంతో ఉందన్నారు. నింధితులను అత్యంత కఠినమైన శిక్షను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చింతం యాకన్న, రొట్టె శ్రీనివాస్, చిన్నపెల్లి పోశాలు, గాదం రవి, ఇప్ప బాబు, ఏసుపతి, గడ్డం శ్రీనివాస్, ఐలన్న, బొల్లెన రమేష్, భద్రు, లింగన్న, సది, రవి, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయిపాపన్నగౌడ్ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతికి ఆహ్వానం

నర్సంపేట, ఆగష్టు 21,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని పాపన్నసెంటర్‌లో బహుజన వీరుడు, స్వయం పరిపాలకుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి కార్యక్రమం ఈ నెల 25 ఆదివాం రోజున ఘనంగా చేయుచుకున్న సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ వేడుకను పురస్కరించుకొని సర్వాపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నుండి ప్రారంభమై, ఆర్డీవో కార్యాలయం మీదుగా ఎమ్మెల్యే క్యాంపు(ఆర్‌అండ్‌బి) కార్యాలయం నుండి ఉదయం 10గంటలకు బహుజన సోదరులతో గౌడ బైక్ ర్యాలీ పాపన్నగౌడ్ విగ్రహం వరకు జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం పాపన్నగౌడ్ విగ్రహం వద్ద 11గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. డివిజన్‌లోని అన్ని మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి మన సోదరులు సకాలంలో హాజరై పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజుగౌడ్, శీలం వీరన్నగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బొడిగె మల్లేశంగౌడ్, కొండి రాముగౌడ్, ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండిగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి

నర్సంపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త



మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో పెద్దకోర్పోలు గ్రామంలో బుధవారం దోమల మందు పిచికారి చేపట్టారు. ఇటీవలే గ్రామంలో దయ్యాల మల్లయ్యకు డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కావడంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు నివారణ చర్యలు తీసుకున్నారు. బాధితుడు ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఇళ్లలో పైరిత్రిం మందును పిచికారి చేయడం జరిగిందని ఇందులో పాల్గొన్న నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి బి.నంద తెలిపారు. ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిశుభ్రత పాటించి అంటువ్యాదులను నివారించాలన్నారు. స్థానిక పల్లె దావకాన వైద్యాధికారి డాక్టర్ సుధా, ఏఎన్ఎం కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌ను ప్రారంభించిన టిపిసిసి సభ్యులు

నర్సంపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం ద్వారక పేటరోడ్డులోని సుహాబిర్యాని మోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ సుహా బిర్యాన్ని హోటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, ఐదవ వార్డు ప్రధాన కార్యదర్శి కొప్పు అశోక్, మోడం కుమార్, ఎదరబోయిన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

నల్లబెల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు తెలంగాణ శాఖ లక్ష్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి.గఫార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో బుధవారం పిఆర్‌టియు తెలంగాణ శాఖ మండల స్థాయి ఎన్నికలను ఆ సంఘం ప్రస్తుత అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం అనునిత్యం ఉద్యమంతో పాటు కృషి చేసే ఏకైక సంఘం పిఆర్‌టియు తెలంగాణ శాఖ అని ఆయన గుర్తు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికలకు ఏడు నామినేషన్లు రాగా గత కమిటీనే మరోమారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలియజేశారు. పిఆర్‌టియు మండల అధ్యక్షునిగా నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఉడుత రాజేందర్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా బానోతు కృష్ణ, ఉపాధ్యక్షులుగా బానోతు బాలు, మహిళా ఉపాధ్యక్షురాలుగా పోరెడ్డి లక్ష్మిదేవి, మహిళా కార్యదర్శిగా ఏ.అరుణ, కార్యదర్శిగా మాలోతు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ఆవుల రవీందర్, మార్త శ్రీనివాస్, కల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తమపై నమ్మకంతో రెండోసారి ఎన్నుకొని సహకరించిన ప్రతి సభ్యునికి, జిల్లా, రాష్ట్ర శాఖకు నూతన కార్యవర్గం అభినందనలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ బాధ్యులు ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన పబ్బతి ప్రతాప్‌రెడ్డి (ఆటోడ్రైవర్) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు స్పందించినచెన్నారావుపేటలో ఆటో యూనియన్ ఆర్థిక సాయం పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంది క్రిష్ణరెడ్డి, సిద్ద ఉపేందర్, యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం, ముఖ్య సలహాదారులు నాంపల్లి సంపత్, ముదురుకోల బిక్షపతి, ఉపాధ్యక్షుడు సాదు రాజు, ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్, క్యాషియర్, ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరి అంద్ర చిన్నయ్య, కమిటీ మెంబర్లు కరెడ్ల శివ, జంగిలి ప్రశాంత్, సుంకరి చిరంజీవి, కందికొండ రాజు, వల్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండిదేశాయిపల్లి గ్రామంలో పోచమ్మబోనాలు

దుగ్గొండి, ఆగష్టు 21, ప్రభాతవార్త



దుగ్గొండి శ్రావణమాసం సందర్భంగా అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు ఘనంగా చేశారు. ముందుగా గృహాలను శుభ్రం చేసుకొని చిన్న పెద్దలు తలంటు స్నానాలు చేసి కొత్తబట్టలు ధరించి మహిళలు బోనం తలపైన ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో నృత్యాలతో బయలుదేరి వెళ్లారు. వర్షాలు బాగా గురి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని గత సంవత్సరం చేసిన అప్పులు తీరాలని పిల్లాపాపలు చల్లంగా ఉండాలని దేవున్ని వేడుకుంటారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## పారిశుద్ధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలి

దుగ్గొండి, ఆగష్టు 21, ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటుదాం ఒక చెట్టు అమ్మపేరు మీద అనే అంశంపై కార్యక్రమం జరిగింది. మానవ గనుడ అనే అంశంపై కార్యక్రమం జరిగింది. మానవహారం కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డ్రైనేజీ కాలువలను శుభ్రంగా ఉంచే విధంగా చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి నల్ల పనులు వంద శాతం వసూలు అయ్యేలా చేయాలన్నారు. ఉపాధిహామి పథకం పనులు గుర్తింపు చేసుకోవాలన్నారు. ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, కొండాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, శశిధర్, సతీష్, ప్రదీప్‌కుమార్, అనందకుమార్, నరేష్, దేవేందర్, పులి రఘుపతి, వాణి, కావ్య, స్రవంతి, టిఏ.సమ్మయ్య, బాలునాయక్, ప్రశాంత్, రమేష్, సదానందం, సుమలత, రాణి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యకళాశాల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగష్టు 21,ప్రభాతవార్త



నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో చెన్నారావుపేటలోని రైతు వేదిక వద్ద బుధవారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.పి.సుజాత వైద్య శిబిరం ఇంచార్జి మాట్లాడుతూ మండల ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ ఐ ప్రకాష్, జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరిరక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధులను, వాంతులు విరేచనాలు, జ్వరాలు తదితర వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాగా వైద్య ఆరోగ్య శిబిరంలో 175 మంది ప్రజలకు ఆరోగ్య సలహాలు, సూచనలు చికిత్స అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సరోజ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేటలోని ప్రత్యేక వైద్య నిపుణులు డా.పి.శశిజ్యోత్స్న, వైద్యులు ఎన్.మనోజ్ఞ, బి.రాజు, ప్రశాంతి, రాజునాయక్, సిహెచ్ జ్యోతి, కె.విజయపాల్, శివకుమార్‌నాయక్, అర్జున్‌రెడ్డి, కే.శ్రవన్‌కుమార్, మట్ట భరత్‌రెడ్డి, వాసవి, బి.భద్రయ్య, లీల, బీ.మహేందర్‌రెడ్డి, పి.మార్త, జయరాజు, శ్రీధర్ రాజు, ఎండి రషీద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి రైతు ధర్నాను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేడు చేపట్టిన రైతు ధర్నాను విజయవంతం చేయాలని నియోజకవర్గ యువజన నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెవర్చేకుండా కాలయపాన చేస్తుందని మండిపడ్డారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# వృద్ధాప్యంలో ఉన్న పెద్దవారిని గౌరవించడం సంస్కృతి

## -సీనీయర్ సిటిజన్స్ దినోత్సవంలో

## జిల్లా జడ్జి జయరాం రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఇంటికి మూలం ఆధారం పునాది అయితే, కుటుంబ వ్యవస్థకి మూల ఆధారం వృద్ధాప్యంలో ఉన్న పెద్దవారని సీనీయర్ సివిల్ జడ్జీ, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి అన్నారు. ప్రపంచ సీనీయర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక అమృతవర్షిణి అక్షర స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న



వృద్ధాశ్రమంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సీనీయర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న పెద్దవారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వయోభారంతో ఉన్న పెద్దమనుషులకు ఓదార్పునిచ్చి వారికి ధైర్యం చెప్పారు. ఒక్కొక్కరుగా వారి మనస్సు లోతుల్లోంచి చెప్తున్న బాధనలు సావధానంగా విన్నారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్జీ మాట్లాడుతూ. .పెద్దమ నుషులను ఇబ్బందులకు గురిచేయ కూడదని హితవు పలికారు. కార్యక్ర మంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, అమృతవర్షిణి, అక్షర స్వచ్ఛంధ సేవ సంస్థ వ్యవస్థాపకులు శ్యామ్, న్యా యా ్ సేవాధికార సంస్థ సిబ్బంది, పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

## -కాటారం సిఐ నాగార్జున రావు

## -కొత్తపల్లిలో 4 సీసీ కెమెరాలు ప్రారంభం..

*కాటారం, ఆగస్టు 21, ప్రభాతవార్త*



సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని కాటారం సీఐ నాగార్జున రావు అన్నారు. బుధవారం కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాటారం ఎస్సై అభినవ్ తో కలిసి నాలుగు సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ నాగార్జున రావు మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అసాంఘీక కార్యక్రమాలకు తావీయకుండ ఉండే అవకాశం ఉందని అన్నారు. కావున గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు అందరు సంఘటితంగా ఒకటై గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కొత్తపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

*చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త*



మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఎండి షాఖాన్‌లు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి అధ్యక్షతన మత్తు పదార్థాలపై అవగాహన, యువతపై దాని ప్రభావం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలకు వ్యాచరచన పోటీలు నిర్వహించి విద్యార్థినీలకు ప్రోత్సహించేందుకు నగదు, బహుమతులు అందజేశారు. యువ చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని తెలిపారు. మత్తు పదార్థాలు వాడడం వల్ల నరాల బలహీనత ఏర్పడి పిచ్చివాళ్లుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థులు గ్రామాలలో మూడవిశ్వాసాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

*చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త*



మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన బండారి ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మండలంలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు పరామర్శించి రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో గొల్లపల్లి రవీందర్, ఎంబి షరీఫ్, నాగేందర్, రమేష్, సదానందం, శంకర్, వెంకన్న, మొగిలి, ప్రభాకర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## -భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు

*గణపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త*



విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుం టామని భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు అన్నారు. బుధ వారం మండలంలోని మెడికల్ కళాశాలను ఎస్సై రేఖ అశోక్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినీలకు ఎలాంటి సమస్యలు ఎదురైన 100కు సంప్రదిస్తే పోలీసులు తక్షణమే అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎలాంటి విషయాలనైనా నిర్భయంగా పోలీసులకు తెలిపితే సమస్య పరిష్కారం ఉంటుందని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ కళాశాల పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులు డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులు కోరుకుంటున్న బంగారు భవిష్యత్తుకు చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కారక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మూసాపురి సరోజనకు ఎమ్మెల్సీ మధుసూదనాచారి మంజూరి చేయించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు బుధవారం అందజేశారు. సరోజన గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పోంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంది. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 45 వేలను మంజూరి చేయించారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు చెక్కును భాధితురాలికి అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు చింతల రమేష్ ముదిరాజ్, నాయకులు జన్నె యుగేందర్, పువ్వాటి హరికృష్ణ, గురుకుంట్ల కిరణ్, కోడెల రాజమల్లు, వేణువంక శ్రీదేవి, ఉప్పుల కిరణ్, రాయని శ్రీకాంత్, శంకర్, మూసాపురి రవీందం పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# నేడు ఎక్సైజ్ ఆధ్వర్యంలో వేలం పాట

*కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త*

నేడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలో వేర్వేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉన్నది ఉన్నట్లుగా వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ కిష్టయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వాహనాల వేలంలో పాల్గొనే వారు ధరావత్తుగా 50% సోమ్మును ముందస్తుగా చెల్లించి, మిగిలిన సోమ్మును వాహనం పొందిన తర్వాత అదే రోజు చెల్లించాలిన తెలిపారు. తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకొనవలసి ఉంటుందన్నారు. వేలంలో వాహనం తీసుకున్న వారు జిఎస్టీని కూడా చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇట్టి వాహనాల వేలం నేడు అనగా గురువారం ఉదయం 11గంటలకు జిల్లా ఎక్సైజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి ఉద్యోగి మొక్కలు నాటి సంరక్షించాలి

*భూపాలపల్లి, ఆగస్టు21, ప్రభాతవార్త*



ప్రతి సింగరేణి ఉద్యోగి మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏరియాలోని కేటికే ఓసీపీ 02 గని ఆవరణలో జరిగిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పచ్చదనం పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు అనారోగ్యానికి పాలవుతున్నారని అందుకే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకట్రామిరెడ్డి, అధికారులు నజీర్, పోషమల్లు, కృష్ణయ్య, వినోద్, శంకర్, ప్రశాంత్, యూనియన్ నాయకులు జోగ బుచ్చయ్య, పి నారాయణ, కృష్ణ, కరీముల్లా తదితరులు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలిపారు.

# ఉత్తమ విద్యార్థికి అభినందన

*భూపాలపల్లిరూరల్, ఆగస్టు21, ప్రభాతవార్త*




భూపాలపల్లి మండలం లోని కమలాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను బుధవారం ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన వరుణ్‌తేజ, రోహిత్‌కుమార్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే పద్మావతి 1000 నగదుతో పాటు మెమొంటో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిపెండెంట్‌లకు ఉత్తర్వులను అందజేత

*భూపాలపల్లి, ఆగస్టు21, ప్రభాతవార్త*



సింగరేణిలో కారుణ్య నియామక ఉత్తర్వులను డిపెండెంట్‌లకు బుధవారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేశారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు 14 మంది డిపెండెంట్లకు నియామక ఉత్తర్వులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్, ఎస్ఓటుజిఎం వెంకట్రామిరెడ్డి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నీది గల్లీ స్థాయి.. ఎమ్మెల్సీ రవీందర్‌రావుది ఢిల్లీ స్థాయి

-ఎమ్మెల్సీని విమర్శించేస్థాయి నీకు లేదు

-పూటకోక్క పార్టీ మారే అంజయ్య

-నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

-స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన

బిఆర్ఎస్ నాయకులు కన్న



మహబూబాబాద్,ఆగస్టు21,ప్రభాతవార్త

ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడ్డ కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు గణపురం అంజయ్యపై బిఆర్ఎస్ నాయకుడు మంగళంపల్లి కన్న భగ్గుమన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మంగళంపల్లి కన్న మాట్లాడుతూ గణపురం అంజయ్యది ఎమ్మెల్సీని విమర్శించే స్థాయి కాదన్నారు. నీది గల్లీ స్థాయి అయితే ఎమ్మెల్సీ రవీందర్‌రావుది ఢిల్లీస్థాయి అన్నారు. పూటకొక్క పార్టీ మారే అంజయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నువ్వేంతా నీ బ్రతుకెంతా అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రవీందర్‌రావు చేసిన సహాయాన్ని మరిచి నేడు ఆయనమీదే విమర్శలు చేసే స్థాయికి దిగజారావంటే నిన్ను ఏం అనాలో అర్థం కావడంలేదని విమర్శించారు. అంజయ్యను కాంగ్రెస్‌పార్టీ తరిమికొట్టి బయటకు గెంటేసింది మరిచావా అని చురుకలు అంటించారు. అంతేగాకుండా పొగాకు వ్యాపారం, బట్టల వ్యాపారం చేసి ఐపి పెట్టలేదా నువ్వు అని అంజయ్యను సూటిగా ప్రశ్నించారు. అంజయ్య నోరు అదులో పెట్టుకోవాలని లేనిపక్షంలో అదే బట్టల బజార్‌లో నీ బట్టలు విప్పి కొట్టడం కాయం అని ధ్వజమెత్తారు. ఆర్థిక నేరస్థులు రాజకీయాలకు వచ్చి రాజనీతి శాస్త్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీది మోసం చేసే వ్యక్తిత్వం అని గత ఎన్నికల్లో సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకొని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డావని విమర్శించారు. గతంలో జిల్లాకేంద్రంలో ఉన్న నిజాం చెరువులో ప్లాట్లు చేసుకొని విక్రయించుకున్నది నువ్వు కాదా అని మండిపడ్డారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, సొసైటి చైర్మన్ రంజిత్, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు, సలీం, నాయకులు రఘు, శ్రీను, పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కిటకజనిత వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్యశాఖ అధికారి జి.మురళిధర్

మహబూబాబాద్,ఆగస్టు21,ప్రభాతవార్త



వర్షాకాలంలో కీటకజనిత వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా చికెన్‌గునియా, డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా తదితర వ్యాదులు రాకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. మలేరియా లార్వాలను డిస్కవర్ చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వసతిగృహాలను విజిట్ చేయాలని, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తి పరిశుభ్రత పాటించినప్పుడే వ్యాదులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ శ్రవణ్‌కుమార్, కెవి రాజు, గీత, డిపిఓ రుక్మొద్దిన్, హెల్త్ ఎడ్యుకేటర్, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## భూమి,భుక్తికోసం పోరాడిన యెధుడు రంగన్న

బయ్యారం,ఆగస్టు21,ప్రభాతవార్త



ఆదివాసి గిరిజన పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన యెధుడు కామ్రేడ్ చేపూరి రంగన్న అని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమొక్రసి రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గౌని ఐలయ్యలు పెర్కొన్నారు. బుధవారం మండలంలోని కారుకొండలో చేపూరి రంగన్న స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని పార్టీ సీనియర్ నాయకులు మోకాళ్ల వీరస్వామి, ఆవునూరి మధులతో కలసి జెండా ఆవిష్కరించారు. అనంతరం బయ్యారం సబ్‌డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళికృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల వరకు పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు విప్లవకారులు వెలకట్టలేని త్యాగాలు చేశారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కమ్యూనిస్టు విప్లవకారులకు రంగన్న వెన్నుదన్నుగా నిలిచాడని పోడుభూముల సాధన, తునికాకు ధరల పెరుగుదల, వ్యవసాయ కూలీల రేట్ల పేరుగుదల, గిరిజన ప్రజలపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించాడని కొనియాడారు. పీడిత ప్రజల విముక్తికోసం అసమాన త్యాగాలు చేసిన కమ్యూనిస్టు విప్లవ యెధులు చూపిన బాటలో సమసమాజ స్థాపనకై పోరాడడమే చేపూరి రంగన్నకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. అనంతరం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారి ఐలయ్య, జడ సీతారామయ్య, సత్యనారాయణ, ఊకే పద్మ, నర్సింహ, నాగేశ్వర్‌రావు, లింగన్న, సమ్మయ్య, నాగేశ్వర్‌రావు, సమ్మక్కలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామగిరి బిక్షం, బిక్షపతి, కొమరయ్య, చైతన్య, మధు, మల్లయ్య, జనార్ధన్, వెంకటేశ్వర్లు, రాము, ఉపేందర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలసిన సిపిఐ నాయకులు

కురవి,ఆగస్టు21,ప్రభాతవార్త



కురవి ఎస్సైగా జి.సతీష్ ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలు నిష్పక్షపాతంగా న్యాయం అందించడానికి ప్రయత్నం చేయాలని, శాంతిభద్రతలు కాపాడడంలో అగ్రభాగాన నిలువాలని కోరారు. ఆయన వెంట బుర్ర సమ్మయ్య, కన్న వెంకన్న, బుడమ వెంకన్న తదితరులు ఉన్నారు.

## దుర్బాకుల సత్యం మరణం తీరని లోటు

కురవి,ఆగస్టు21,ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త దుర్బాకుల సత్యం మరణిం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ అన్నారు. బుధవారం ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట బుక్క నాగరాజు, లక్ష్మయ్య, ఆనందం, కత్తి వెంకన్న, డాక్టర్ శరత్‌కుమార్, యాకరాజు, భరత్, వీరన్న తదితరులు ఉన్నారు. కాగా అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి సత్యం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నల్లు సుధాకర్‌రెడ్డి, బి.అజయ్‌సారథి తదితరులు ఉన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న బాలబ్రహ్మానంద సరస్వతి

కురవి,ఆగస్టు21,ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని బుధవారం నైమి శారణ్య పిఠాధి పతులు శ్రీ బాల బ్రహ్మానందసరస్వతి స్వా మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాలబ్రహ్మానంద సరస్వతిస్వామి వీరభద్రస్వామి వారి తత్వం గురించి ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, అర్చకులు, సిబ్బంది రవి, జగన్, జితేందర్ భక్తులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## వార్షిక రుణ ప్రణాళిక విడుదల

-జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో

మహబూబాబాద్,ఆగస్టు21,ప్రభాతవార్త



వార్షిక రుణప్రణాళిక 2024-25కు సంబందించిన యాక్షన్‌ప్లాన్ బుధవారం విడుదల చేసినట్లు జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడాదికి గాను జిల్లా రుణాల లక్ష్యం రూ.4581.31కోట్లుగా నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి, బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, యూబిఐ మేనేజర్ హేమంత్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట గ్రంథాలయానికి నా సహకారం ఎల్లప్పుడు ఉంటుంది

-గ్రంథాలయ రాష్ట్ర చైర్మన్ రియాజ్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు21,ప్రభాతవార్త



మానుకోట జిల్లా గ్రంథాలయానికి నా సహకారం ఎల్లప్పుడు ఉంటుందని తెలంగాణ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాలంలోనే గ్రంథాలయాలను వినియోగించుకొని విజ్ఞాన, వివేకవంతులై సమాజంలో మంచి స్థాయికి చేరగలిగారన్నారు. అన్ని వనరులు ఉన్న జిల్లా గ్రంథాలయానికి ప్రతిరోజు విదిగా వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకొని అన్ని రకాల ఉద్యోగ అర్హత పరీక్షల్లో మంచి మార్కులు సాదించి ఉద్యోగం చేస్తూ దేశాభివృద్ధికి తొడ్పడాలన్నారు. రాష్ట్రంలో గ్రంథాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, లైబ్రేరియన్‌లు జి.వీజేందర్, సిహెచ్ రవి, సిబ్బంది వీరేందర్, భూలక్ష్మి, పాఠకులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

కురవి,ఆగస్టు21,ప్రభాతవార్త

తండ్రికి తలకొరివిపెట్టిన విషాదకర సంఘటన బుధవారం కురవి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలకేంద్రానికి చెందిన దుర్బాకుల సత్యనారాయణ(48) అనారోగ్యంతో మృతిచెందాడు. అతనికి బార్య సరిత, కూతురు అక్షయ ఉన్నారు. కొడుకులు లేకపోవడంతో కూతురే తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సంఘటనను చూసిన పలువురు కంటతడి పెట్టారు. సత్యనారాయణ మృతితో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.



# 5వ వార్డులో లోవోల్టేజీ సమస్య తీరింది

**బుగ్గలు కాంతిగా వెలుగుతున్నాయి,**

**ప్యాన్లు తిరుగుతున్నాయి**

**వార్త కథనానికి స్పందన**

*నెల్లికుదురు, ఆగష్టు 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని 5వ వార్డుకు చెందిన పలువురి ఇండ్లలో గత 2,3సంవత్సరాలుగా గృహాలకు లోవోల్టేజీ విద్యుత్‌తో 'విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం,గృహాల్లో బుగ్గలు ఎలుగలేని పరిస్థితి' అనే వార్త కథనం ఈ నెల 17న ప్రచురితం కావడంతో కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు బుధవారం సంబంధిత విద్యుత్ పోల్‌లకు థర్డువైరు గుంజి సరిచేయడంతో నాణ్యమైన విద్యుత్ గృహాలకు సరఫరా అవుతుండటంతో కాలనీ వాసులు ఆనందిస్తూ,విద్యుత్ అధికారుల సేవలను అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఆరూరి శ్రీనివాస్,ఆరూరి ఏకాంబ్రం,పులి నరేష్,కొట్టె సోమయ్య,గుండా రాజేందర్‌లతోపాటు విద్యుత్ సబ్ ఇంజనీర్ హరీష్,లైన్‌ఇన్స్పెక్టర్ మహమ్మాద్ యాకుబ్,సిబ్బంది మద్ది వెంకన్న,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నెల్లికుదురు,ఆగష్టు 21, ప్రభాతవార్త*



మండలంలోని బంజర గ్రామానికి చెందిన జాని అల్లుడు మహమ్మద్ పాష ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.కాగ మృతుని కుటుంబాన్ని బుధవారం బంజర మాజీ సర్పంచ్ నెలకుర్తి వెంకట్‌రెడ్డి పరమార్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం కుటుంబానికి రూ.5వేలను ఆర్థిక సహాయంగా అందచేశారు.ఈ కార్యక్రమంలో బానోతు జగన్‌నాయక్,బండ్ల దేవేందర్‌రెడ్డి,బానోతు హుస్సెన్‌నాయక్, గుగులోతు శ్రీనునాయక్,గొట్టె పుల్లయ్య,గొట్టె పెద్దులు,ములుకలపల్లి వెంకన్న,మాలోతు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ధర్నాను విజయవంతం చేయండి

*దంతాలపల్లి,ఆగష్టు 21, ప్రభాతవార్త*



నేడు మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని మండల సోషల్ మీడియా ఇంచార్జ్ చిల్ల రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజలను తప్పుతో పట్టిస్తుందన్నారు.రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో ఆర్హులందరికి రుణమాఫీ కాలేదన్నారు.ఈ క్రమంలో కాంగ్రేస్ మోసపూరిత విధానాలను వ్యతిరేఖంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆజ్ఞానుసారం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ధర్నాను విజయవంతం చేయండి

*నర్సింహులపేట,ఆగష్టు 21, ప్రభాతవార్త*



నేడు మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజలను తప్పుతో పట్టిస్తుందన్నారు.రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో ఆర్హులందరికి రుణమాఫీ కాలేదన్నారు.కాంగ్రేస్ పార్టీ మోసపూరిత విధానాలను వ్యతిరేఖంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కేటిఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆజ్ఞానుసారం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హత్యచేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

*తొర్రూరు,ఆగష్టు 21,ప్రభాతవార్త*




కలకత్తాలో మౌనికపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని నిరసనగా శ్రీవాణి ఎడ్యుకేషనల్,సోషల్ సర్వీస్,తొర్రూరు లైన్స్‌క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంఓ సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి అధ్యక్షతన బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద మౌని దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగమణి మాట్లాడుతూ మహిళలపై హింసను ప్రేరేపించే అంశాలను అరికట్టాలని మహిళలు విద్యార్థులను రక్షించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యారని ఈ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఒక వైద్య వృత్తిలో ఉంటూ అమానుషంగా అతి దారుణంగా చిత్రహింసకు గురిచేస్తూ అత్యాచారానికి గురిచేసారని ఇంతటి దారుణానికి గురైన మౌనిక కుటుంబానికి న్యాయం జరగాలన్నారు.నేటి సమాజం ఆడపిల ్లలను సురక్షితంగా బతకనివ్వడం లేదని చిన్నపిల్ల ల దగ్గర నుండి ముసలి వాళ ్ళ వరకు ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని మహిళలకు తగిన రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వాలు పని చేయాలని కోరారు.ఈ దీక్ష కార్యక్రమానికి లయన్స్ సేవా తరలి అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి న్యాయవాది విజయ మహిళా ఉపాధ్యాయులు రాజ సుకన్య రేణుక సబిహాహాను హిమావతి వందన జ్యోతి భాగ్య సేవా తరుణి సభ్యులు రాధిక ఉమా నాగలక్ష్మి రిటైర్డ ఉపాధ్యాయులు చైతన్య కళా సమైక్య అధ్యక్ష కార్యదర్శుఉ మన్నూరు ఉమా పినాకపాణి వెంకట్‌రెడ్డి వెంకన్న తదితరులు సంఘీభావం తెలిపారు.

# ఆంక్షలు లేకుండా అర్హులకు రుణమాఫీ చేయాలి



*నర్సింహులపేట,ఆగష్టు 21, ప్రభాతవార్త*

ఆంక్షలు లేకుండా అర్హులకు రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండ బిక్షంరెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ నాగరాజుకు,మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు.రూ.2లక్షల రుణమాఫీకి ఏలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు వర్తింపచేయాలన్నారు.రైతులకు రుణమాఫీ ప్రక్రియ అర్థంకాక నేడు బ్యాంక్‌ల చుట్టు తిరుగుతున్నారని,దీనికి కారణం ప్రభుత్వ విధానమే అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మిర్యాల వెంకన్న,శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ బొల్లం రమేష్,మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న,నర్సింహారెడ్డి,కొంపెల్లి నరేష్,బి నర్సయ్య,మాజీ వార్డు సభ్యులు బారీ లింగన్న,రామాచారి,రామకృష్ణ,ఎండి మధార్,అలువాల నవీన్,చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

*గార్ల, ఆగష్టు21 ప్రభాతవార్త:*



పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను ఆసుపత్రికి 108లో తీసుకెళ్తున్న క్రమంలో అంబులెన్స్ లోనే సుఖప్రసవం అయిన సంఘటన మండలంలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన కన్యాకుమారి నిండుగర్భిణి నొప్పులు వస్తుండటంతో కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో గ్రామానికి వెళ్ళి నొప్పులతో బాధపడుతు మహిళలను ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో గర్భిణి మహిళకు నొప్పులు పెరగడంతో 108 ఈఎంటీ ఎల్ శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేశారు. పండింటి ఆడబిడ్డకు తల్లిజన్మనివ్వగా మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు 108సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడటమే కాక అత్యవసర సమయంలో నిండుగర్భిణికి సుఖప్రసవం చేసి ఆదుకుంటున్న సిబ్బంది ఎంతో పుణ్యం చేసుకుంటున్నారని, 108ఈఎంటి ఎల్.శ్రీనివాస్, పైలెట్ సైదులకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తొర్రూరు వార్త

# స్థానిక సంస్థల ఎన్నికలకోసం కసరత్తు

*నర్సింహులపేట,ఆగష్టు 21,ప్రభాతవార్త*

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా గెలుపే లక్ష్యంగా కిసాన్ పరివార్ అధినేత సనావత్ భూపాల్‌నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఈ నెల 25న కందికొండలో సర్పంచ్,ఎంపిటీసిలుగా నిలపడాలనే ఆసక్తి ఉన్న వారిందరితో సమావేశం ఏర్పాటుచేయనున్నట్లు నాయక్ టీం సభ్యులు మండల ఇంచార్జ్ గణేష్ తెలిపారు.

# దళిత సంఘాల భారత్‌బంద్ విజయవంతం

*నెల్లికుదురు,ఆగష్టు 21,ప్రభాతవార్త*



ఎస్సీ ఉపవర్గీకణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ ఆగష్టు 1న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నీరసిస్తూ,కోర్టు నిర్ణయాల్లో రాజకీయ జోక్యంను వ్యతిరేఖిస్తూ దళిత సంఘాల భారత్‌బంద్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది.కాగ బంద్‌లో వ్యాపార, వాణిజ్య,విద్యాసంస్థలతోపాటు ఆర్టీసి హకరించినట్లు మాలమహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లాకార్యదర్శి దాసరి యాకయ్య,జిల్లా నాయకులు దాసరి ప్రకాష్,అశోద యాకుబ్,మదారి ప్రశాంత్,మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు, అద్దంకి యువసేన అద్యక్షులు సంజీవ, రజినికుమార్, దర్గయ్య, ఉప్పలయ్య, వెంకన్న,చదల ఎల్లయ్య,సమ్మయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో...**

ఇనుగుర్తి ః ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని మాలమహానాడు కమటీ అధ్యక్షులు నాగెల్లి సుదీర్ తెలిపారు.ఈ మేరకు ర్యాలీ నిర్వహించి బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,బేతుమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న,యనమాల దర్గయ్య,నాగేల్లి వెంకటేష్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ

*చెన్నారావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త*



శ్రీకృష్ణజన్మాష్టమి వేడుక ఆహ్వాన పత్రికలను చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ గూడ అరుణ చేతుల మీదుగా బుదవారం ఆవిష్కరించారు. శ్రీఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో ఆగస్టు 26 నుండి వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఎల్లాయిగూడెం జల్లి గ్రామం వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చేపట్టనున్నారు. అనంతరం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బాగా భగవద్గీతను ఎస్ఐకి అందించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం- ప్రబోద సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- వరంగల్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు ఓం ప్రకాష్ ఆచారి మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ ఎంపిపి జక్కా అశోక్, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, సంగం కమిటీ సభ్యులు ప్రకాష్, ఆచారి, శరత్, కట్టయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# లాయర్ గిరికి ఘన నివాళ్ళు

*గార్ల, ఆగష్టు21 ప్రభాతవార్త:*

వండల కేంద్ర పరిధిలోని జీవంచిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది జంద్యాల యాదగిరి అలియాస్ లాయర్‌గిరి బుధవారం అనారోగ్యంతో అకాల మృతిచెందినాడు. మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మీ, షాదిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసి అనంతరం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి లాయర్‌గిరి బౌతకదేహాన్ని సందర్శించారు. ఈసందర్బంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబానికి ఇంటపెద్దదిక్కు కోల్పోవడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరావు, మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, గుగులోత్ శ్రీనివాస్, పాల్యి కిషన్, గులగట్టు లెనిన్, కట్టా శ్రీనివాస్, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, కోలాకుమార్‌గౌడ్, కాముని శ్రీనివాస్, తదితరులున్నారు.

# గుండ్రాత్‌పల్లిలో కత్తితో దాడి

కాటారం, ఆగస్టు 21, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామానికి చెందిన నగునూరి సాయికిరణ్ పై అతని బావ కమ్మగోని ప్రనయ్ మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. సాయి కిరణ్ సోదరి నగునూరి సాయి ప్రియను చెన్నూరు మండలం బావురావుపేట గ్రామానికి కమ్మగోని ప్రణయ్‌తో వివాహం జరిగింది. వివాహమైనప్పటినుండి ప్రణయ్ సాయిప్రియపై వేధింపులకు గురి చేసేవాడని తెలిపారు. ఇట్టి విషయంపై పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిపించిన కానీ ప్రణయ్‌లో ఏమాత్రం మార్పు రాలేదు. సాయి ప్రియ సోదరుడు సాయికిరణ్ ఈ విషయమై మండలించి సాయి ప్రియను గుండ్రాత్‌పల్లికి పది రోజుల క్రితం తీసుకువచ్చాడు. దీంతో కాపురానికి వెళ్లకపోవడంతో సాయి ప్రియ సోదరుడు సాయికిరణ్ సపోర్టుతో ఇలా చేస్తుందని కిరణ్ భావించి ఎలాగైనా సాయికిరణ్‌ని చంపి అడ్డు తొలిగించాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేసి చంపే ప్రయత్నం చేసినట్లు సాయికిరణ్ కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డకు పెద్ద కష్టం
## దాతల సాయం కోసం ఎదురుచూపు

కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త



పేదింటి ఆడబిడ్డకు పెద్ద కష్టం ఎదురైంది. సాయమందించి ఆదుకునే వారి కోసం ఎదురుచూస్తోంది. మండల ంలోని నారాయణపురం శివారు చెరు వుకోవ మ్మితండాకు చెందిన దారావత్ జ్యోని కుమార్తె మమత గత నెల మానుకోటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రసవించి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయిన తర్వాత తీవ్ర జ్వరం రావడంతో మళ్లీ మానుకోటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించారు. వైద్యం చేయడానికి నిరాకరించడంతో అక్కడి నుండి మమతను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మతకు కామెర్లతో బాడీ ఇన్‌ఫెక్షన్ అయిందని, డెంగీతో లివర్ డ్యామేజీ అయిందని దీని వల్ల ఆమె ప్రాణాపాయ స్థితిలో ఉందని వెల్లడించారు. ప్రాణం దక్కించుకునేందుకు ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదరికంలో ఉన్న మమత కుటుంబం వైద్య ఖర్చుల కోసం దాతల సాయం అర్థిస్తోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో తమకు అండగా నిలవాలని వేడుకుంటున్నారు. దాతలు 9701059077కు ఫోన్‌పే/గూగుల్‌పే ద్వారా సాయమందించాలని కోరారు. తమ బిడ్డకు పునర్జన్మను ప్రసాదించాలని ఆమె తల్లిదండ్రులు ప్రాథేయపడుతున్నారు.

# పూనుగొండ్లలో నేడు పొట్ట పండుగ

గంగారం, ఆగస్టు 21, ప్రభాతవార్త

మండలంలోని పూనుగుండ్లలో పొట్ట పండుగను (వెన్ను కట్టే పండుగ)ను ఈనెల 22న ఘనంగా నిర్వహించనున్నారు. మఘ కార్తె సందర్భంగా పూజారులు పొట్ట పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. గ్రామంలోని శ్రీ పగిడిద్దరాజు గుడిని పూజారులు శుద్ధి చేసి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు, గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాత్రి సమయంలో గుడి నుండి పడిగె రూపంలో పసుపు కుంకుమ పాజ సామాన్లు తీసుకొని గద్దెపైకి వెళతారు. గద్దె వద్ద పూజలు నిర్వహించి రాత్రి అంతా జాగారం చేస్తారు. శుక్రవారం ఉదయం పొద్దుపొడవక ముందే గద్దెలపై ఉంచిన పూజా సామాగ్రి తీసుకొని బూరకొమ్ముల శబ్దాల నడుమ పగిడిద్దరాజు గుడికి వెళ్తారు. గద్దెపై నఉండి గుడికి వచ్చే దారుల్లో మహిళలు, పూజారులు నీళ్ల ఆరగిస్తారు. అనంతరం పూజారులు కొత్తగా పొట్టకు వచ్చిన ధాన్యాన్ని నైవేద్యంగా పగిడిద్దరాజుకు సమర్పిస్తారు. ఆ తర్వాతనే ఆదివాసీలు కొత్త ధాన్యాన్ని ఇళ్లకు స్వీకరిస్తారని పూజారులు తెలిపారు. పొట్ట పండుగ పూజా కార్యక్రమం నిర్వహించేందుకు బుధవారం నుండే ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పెనక రాజేశ్వరి, సురేందర్, పురుషోత్తం, సమ్మయ్య పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టీయుటిఎస్ కృషి

కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు పిఆర్‌టియు టిఎస్ కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం పర్యటించి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్ పిజి హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బిఇడి అభ్యర్థులకు సైతం పదోన్నతుల్లో అవకాశం కల్పించాలన్నారు. 2003 డిఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని, నూతన పిఆర్‌సి ప్రకటించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు బీరం జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి గోపాల శ్రీధర్, పిజిహెచ్ఎంలు కోట కనకయ్య, బండారు నరేందర్, పత్తి వీరస్వామి, సురేష్‌నాయుడు, ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్ ఉపేందర్, ప్రవీణ్, సురేష్, హరికృష్ణ, రాజ్‌కుమార్, సుధాకర్, జనార్ధన్, హరినాథ్ పాల్గొన్నారు.

# జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడిగా యాకాంతంగౌడ్

కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త





కేసముద్రం మండల జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గ ఎన్నికలను బుధవారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా చిర్ర యాకాంతంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండారు నరేందర్, కోశాధికారిగా గాదుదుల మోహనకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా గోనె యాదగిరి, చందా గోపి, చెకుముకి కన్వీనర్‌గా నన్నపు రాజు, నర్సింహరాజు, సమతా కన్వీనర్‌గా గనె పావనిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని కల్వల హైస్కూల్ ప్రాంగణంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ పర్యవేక్షణలో ఈ కార్యవర్గ ఎన్నిక జరిగింది. జనవిజ్ఞాన వేదిక ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను తొలిగించేందుకు కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

# బాల్య మిత్రుడికి సన్మానం

కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త



కేసముద్రంకు చెందిన అరుంధతి సేవా ట్రస్టు చైర్మన్ భూక్య బాలునాయక్‌కు డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా ఆయన బాల్యస్నేహితులు అతనిని అభినందించారు. ఈమేరకు 1988-89 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలునాయక్‌ను ఘనంగా సన్మానించారు. జర్మనీలోని ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన బాలునాయక్ గతంలో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సాహంగా పని చేసిన తీరును నెమరువేసుకున్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి మంచి పేరు సంపాదించుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, ప్రవీణ్, రాంచందర్, సుధాకర్, శంకర్, ఏకాంబరం, వెంకటరెడ్డి, మొయినొద్దీన్, రవి పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి

పాలకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం ఎల్లరాయిని తొర్రూరు గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్తలు బక్క బక్కయ్య, లొంకా సోమనర్సయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం వారి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త



ఒకవక్క అంగవైకల్యం ఆపై కూతుర్లకు వివాహం చేసిన తరుణంలో ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఎవరు లేని సమయంలో తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో బుదవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన మార్త రాంబాబు(50) రోడ్డు ప్రమాదంలో కుడికాలు పూర్తిగా కోల్పోయి చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తమ ఇద్దరి కూతుర్లకు వివాహం చేయడంతో కొంత ఆర్థిక భారం ఏర్పడి మనస్తాపం చెందాడు. ఇదిలా ఉండగా బుదవారం తన భార్య కళను బంధువుల ఇంట్లో శుభకార్యం ఉంది. నీవు వెళ్ల అని చెప్పి ఆమె శుభకార్యానికి వెళ్లడంతో ఇది గమణించిన రాంబాబు ఇంట్లో ఎవరు లేని సమయంలో తనకున్న అంగవైకల్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులను భరించలేక మనస్తాపం చెందిన ఇంట్లోనే లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమణించిన భార్య కూతుర్లు కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు మృతదేహాన్ని ఉరి నుండి తీశారు. అప్పటికే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు గమణించారు. భార్య మార్త కళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రశాత్‌బాబు పేర్కొన్నారు.

# గూడూరులో మాలమహానాడు బంద్

గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన భారత్ బంద్ పిలుపులో భాగంగా గూడూరులో కూడా బుధవారం బంద్ చేపట్టి విజయవంతం చేసినట్లు మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ తెలిపారు. బంద్‌కు సహకరించాలని ముందుగానే మండలంలోని వ్యాపార వర్గాలను, విద్యా సంస్థల వారికి విజ్ఞప్తి చేయడంతో పాటు మాలమహానాడు ప్రతినిధులు బుధవారం ఉదయం నుండే బంద్‌ను పర్యవేక్షించి దుకాణాలను మూయించి వేసినట్లు తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా, మండల నాయకులు తప్పెల జయపాల్, ఎడ్ల రమేష్, ముత్యం లక్ష్మీనారాయణ, సింగుడాల వీరస్వామి, బత్తుల యాదగిరి, గుండు రాములు, నూనె రాములు, లక్ష్మీనారాయణ, ఉపేందర్, అనిల్, కరుణాకర్, రాములు, వీరస్వామి, కళ్యాణ్, దోమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ మండలకార్యాలయాల్లో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేయాలి

### యాప్‌లో వివరాలు సరైన విధంగా నమోదుచేయాలి.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :

నరపతీ మండలకార్యాలయంలో ఎల్ఆర్ఎస్ గురించి హెల్ప్‌డెస్క్ ఏర్పాటుతోపాటు ఎల్ఆర్ఎస్ యాప్‌లో దరఖాస్తు దారుల వివరాలు సరైన విధంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఎల్ఆర్ఎస్ కింద 52వేల దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశంగా ఈ ఎల్ఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. పంచాయతీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, ఇరిగేషన్ ఏఈలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు అవగాహన కల్పించేందుకు వివరాల్లో కరెక్షన్స్ కోసం సంబంధించిన పత్రాలను సమర్పించాలని గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతీ మండల కార్యాలయంలో ఈ ఎల్ఆర్ఎస్ గురించి హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు తగిన సూచనలు అందించాలని, వారి సందేహాలను నివృతినత చేయాలని సూచించారు. గ్రామాల వారీగా సర్వే నంబర్‌ల ప్రకారం దరఖాస్తుల వివరాలు నమోదు చేయాలని, దీంతో ఫీల్డ్ విజిట్‌లో ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ ల్యాండ్స్, నిషేధిత ఆస్తుల వివరాల్లో భూములను కాపాడాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గడ్‌కూడా మాస్టర్‌ప్లాన్ కిందకు వస్తున్నందున విలేజ్‌మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు వెడల్పును సరిచూసుకోవాలన్నారు. శనివారానికల్లా ప్రతీ గ్రామపంచాయతీల వారీగా వంద దరఖాస్తులు లక్ష్యంగా ఎల్ఆర్ఎస్ యాప్‌లో ప్రణాళికాబద్ధంగా నమోదు చేయాలన్నారు. త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తిచేసిన మూడు మండలాల బృందాలను ఎంపికచేసి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ఎల్ఆర్ఆర్ఎస్ యాప్‌పై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.

**సొంతవైద్యం ఉపయోగించి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దు..:**

జిల్లా కలెక్టర్ పాముకాట్లు, కుక్కల బెడదపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాము, కుక్క కాటు వేసిన వెంటనే ఏరియా ఆస్పత్రికి తీసుకరాఆలని, సొంత వైదనయం, పసరుమందులు ఉపయోగించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గ్రామాల్లో ప్రజలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్‌భాషా సూచించారు. వానాకాలం దృష్ట్యా జిల్లాలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నందున గ్రామాల్లో దోమల నివారణకు నీరు నిల్వకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీలలో పిచికారీ ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో సరిత, డీపీవో స్వరూప, ఈడీఎం గౌతమ్, అన్నిమండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, నీటిపారుదల ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కార దిశగా ప్రభుత్వం

### బండి, కేటీఆర్ కూడా కలుపుకొని ఒకే మాట

### గత ప్రభుత్వాల రుణమాఫీకై రైతులకు నరకయాతన పొన్నం



భీమదేవరపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త :

వీరభద్ర దేవస్థానంలో రుద్ర హోమం నిర్వహించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని గుర్తు చేస్తూ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు రైతు రుణమాఫీ హామీని పూర్తి చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ అని రైతులకు ఆశ చూపి ఐదు సంవత్సరాల్లో రైతులు నరకయాత్ర పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం కాదా బిజెపి కేంద్ర ప్రభుత్వంలో ఉండి రైతులకు చేసింది ఏమిటంటే వారికే తెలియాలి రుణమాఫీపై మాట్లాడే వ్యక్తులు వివేకం ఉండాలని ఎద్దేవా చేశారు. కేటీఆర్ బండి సంజయ్ ఒకే మాటతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ పై నాలుగు విడతల్లో పూర్తి చేస్తున్నామని ఒకేసారి లక్షపైన రైతులకు రుణమాఫీ చేశామని గురునత చేశారు. రైతుల రుణమాఫీ పై సమస్యలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారికి దరఖాస్తు ఇవ్వాలని వెంటనే సమస్యను పరిష్కరిస్తారని రైతులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ నియమ నిబంధనలు ప్రకారమే రుణమాఫీ చేశామని అన్నారు.

# పాపయ్యపేటలో గుప్తనిధుల తవ్వకాల కలకలం

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగిన ఘటన చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటలో బుధవారం చోటు చేసుకుంది. పాపయ్యపేట గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో వ్యవసాయ బావి వద్ద గుప్త నిధులు ఉన్నట్లు భూతవైద్యుల ద్వారా తెలుసుకున్న వ్యక్తి మంగళవారం రాత్రి ఇంట్లో వ్యవసాయ బావి వద్దకు తవ్వకాలు జరిపినట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు సదరు వ్యక్తి ఇంటికి వెళ్లి పరిశీలించి తవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. ఇంటి యజమానితో పాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు సమాచారం ఈ విషయమై స్థానిక ఎస్ఐ అరుణ్‌ను వివరణ కోరగా స్థానికుల నుంచి వచ్చిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో పరిశీలించగా తవ్వకాలు జరిగినట్లు గుర్తించి పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

# రేపు ఐడిఓసీ హాలులో చర్చా వేదిక

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముసాయిదా ఆర్ఓఆర్ చట్టం 2024 అమలుపై రేపు సాయంత్రం 3గంటలకు ఐడిఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజా ప్రతినిధులు, న్యాయ వాదులు, విద్యావేత్తలు, రైతులు, రైతుసంఘాలు, మేధావులు, విశ్రాంత రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, అవగాహన ఉన్న ఇతర వ్యక్తులతో చర్చావేదిక నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్ఓఆర్ ముసాయిదా చట్టం 2024అమలుకు ఆయా వర్గాల నుండి తగు సూచనలు సలహాలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి చర్చావేదికకు హాజరై ఆర్ఓఆర్ ముసాయిదా చట్టం 2024అమలుకు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ సూచించారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్ వసతి గృహాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనంపై ఆరా తీశారు. ఇంటర్ మీడియట్ తరగతులను కలెక్టర్ సందర్శించి ఆర్థిక, భౌతిక శాస్త్రానికి సంబంధించిన విషయాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పిర్యాదుల పెట్టే సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, స్పెషల్ ఆఫీసర్ హిమబిందు, అరుణ, నయాబ్ తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# 15 రోజులలో నిధులను రికవరీ చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 2016-2017 నుండి 2018-2019 వరకు మంజూరు చేసిన యూనిట్లకు సబ్సిడి



నిధులు డ్రా చేసిన లబ్దిదారుల నుండి 15 రోజుల్లో నిధులు రికవరీ చేయాలని జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ నిధులు డ్రా చేసిన అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్యచరణ ప్రణాళిక ద్వారా మంజూరైన యూనిట్లు గ్రౌండింగ్ తదుపరి రుణము మరియు సబ్సిడి నిధులు లబ్దిదారులు డ్రా చేయాల్సి ఉంటుందని, అలా కాకుండా లబ్దిదారులు నేరుగా సబ్సిడి నిధులు డ్రా చేశారని, బ్యాంకులు వారిగా జాబితా అందచేశామని రికవరికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, ఎల్డిఓం తిరుపతి, వివిధ బ్యాంకుల యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి : పలిమెల,మహదేవ్‌పూర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్,వెంకటాపూర్
మహబూబాబాద్ : దోర్నకల్, మహబూబాబాద్ టౌన్,
మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## అఘోర రుద్ర హోమం చేసిన పొన్నం

భీమదేవరపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త :



తెలంగాణలో ప్రసిద్ది గాంచిన వీరభద్ర దేవస్థానంలో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అఘోర రుద్ర హోమం చేసినారు. మంగళవారం రోజున వీరభద్ర నక్షత్ర దీక్ష సందర్భంగా ఆలయ అర్చకుల అత్యంత వైభవంగా అఘోర పాశుపత రుద్ర హోమం మంత్రి పొన్నం పాల్గొనగా అర్చకులు మొదట గణపతి పూజతో ప్రారంభించి వర్ధిని శివ కుంభంతో ఆవాహనము చేసి ఆవరణ దేవా అర్చన కుంభ సంస్కారం లక్ష్మీ గణపతి హోమం మూల మంత్రములు ఆవరణ హోమాలు అనంతరం అఘోర పాశుపతి రుద్ర హోమం పంచశక్తి హోమాలు నిర్వహించి మహా పూర్ణతి అగ్ని ఉద్వాసన అనంతరం స్వామివారికి కుంభాభిషేకం బిల్వ పత్రాల చేత లక్ష బిల్వార్చన మహా మంగళహారతితో హోమాన్ని అర్చకులు పూర్తిచేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ మహాద్వాసి అర్పనంచేశారు. అఘోర పాశుపతి రుద్ర హోమం నిర్వహించడం ద్వారా లోక కళ్యాణం జరిగి సకాలంలో వర్షములతో పాటు రాష్ట్ర అభివృద్ధి సస్యరక్షణ హోమంలో పాల్గొన్న వారికి సమస్త బాధలు తొలగి సుఖసంతోషములు సంప్రదించునని పురణాల్లో చెప్పబడిందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, ఉపార్చకులు కే రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్ రమేష్, వినయ్ శర్మ, సందీప్ కుమార్, వీరభద్రయ్య, శరత్చంద్ర, శివకుమార్, శ్రావణ్ ప్రసాద్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా రైతులకు రుణమాఫీ : కాంగ్రెస్

భీమదేవరపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకతీతంగా రైతు రుణమాఫీ అమలు చేశామని మండల కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు అన్నారు. బుధవారం రోజున మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల రుణమాఫీ మొదటి విడతలో లక్ష రుణం ఉన్న రైతులకు రెండో విడతలో లక్ష 50పైన ఉన్న రైతులకు మూడో విడతలో రెండు లక్షల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ నిధులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు విడుదల చేశారని గత ప్రభుత్వాలు ప్రజలను విస్మరించి పార్టీ వ్యక్తులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలు చేశారని ఎద్దేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మాత్రం పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ సంబంధించిన రైతులే కాకుండా బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అగ్రనాయకులైన రైతులకు కూడా రుణమాఫీ అందించామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులైన ఆధర రవీందర్, మీసం మహేష్, మాచర్ల సదానందం, పొన్నాల మురళి, గజ్జల సురేష్, దస్తరి కిషోర్, దస్తరి శ్రావణ్, మాడుగుల సంపత్, తకిల్ పాషా, బొల్లంపల్లి ప్రకాష్, గొల్లపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ యాదవ్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య

**-కడుపు నొప్పి కారణం**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో వ్యవసాయం చేసుకుంటూ జీవించుచున్న క్రమంలో రైతు గడ్డిమాందు తాగిన సంఘటన చోటుచేసుకుంది. మృతుని భార్య గోరంటాల దేవేంద్ర భర్త కమల్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం భర్త కమల్ రెడ్డి(51) కొద్ది రోజుల నుండి అనారోగ్యం గురికాగా ఉదయం పొలం వద్దకు వెళ్లానని చెప్పి అక్కడ గడ్డి మందు తాగినట్లు తోటి వ్యవసాయదారులు తెలిపినట్లు తన ఫిర్యాదులు తెలిపారు. ఇట్టి విషయంపై భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా స్థానిక ఎస్సై గోదారి రాజకుమార్ ఫిర్యాదు ప్రకారం పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

## దండేపల్లిలో దొంగ అరెస్టు

**-బంగారం, డబ్బు స్వాధీనం**

**-దొంగను పట్టుకోవడంలో సీఐ, ఎస్ఐలకు అభినందనలు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలములోని దండేపల్లి గ్రామములో గత 20 రోజుల క్రితం కొదాటి ప్రమీల ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో 7 తులాల బంగారం, రూ.15వేల నగదును ఎంతుకువెళ్ళగా ఇతర పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని డ్రాగ్స్ స్కాడ్ జాగిలాలతో పరిశీలించి అప్పటినుండి దొంగ కోసం అన్వేషించిన పోలీస్ అధికారులు అదే గ్రామానికి చెందిన నాయినేని కనకరావు 7 తులాల బంగారం, రూ.15వేల నగదు సొత్తును ఎత్తుకువెళ్లినట్లు స్థానిక సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్, పోలీస్ అధికారుల ముందు ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. పట్టుబడ్డ నేరస్తుని వద్ద సొమ్మును రికవర్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు. దొంగను పట్టుకున్న వారిలో స్థానిక సీఐ, ఎస్సై పులి రమేష్ రాజు కుమార్‌తో పాటు సీసీ ఎస్ అబ్బయ్య, పోలీస్ సిబ్బంది కృష్ణ మోహన్, భాస్కర్, మల్లేష్, సధానందం, రాజయ్య, రాజు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణానే ఆర్టీసి కార్మికులకు రాఖీ పండుగ

**-వంద శాతం ఓవర్‌తో ఆర్టీసి వరంగల్**

**-వంద శాతం ఓవర్‌తో ఆర్టీసి వరంగల్-I డిపో ముందంజ**

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో సిబ్బంది డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ, ఆఫీసు సిబ్బంది అందరు తమ సొంత అన్నా చెల్లెళ్లతో రాఖీ పండుగ జరుపుకోకుండా ఎంతో త్యాగముతో మరియు అంకిత భావముతో పనిచేసి రాఖీ పండుగ తేది 19-08-2024 న 71,107 కిలోమీటర్లు ఆపరేట్ చేసి 50లక్షల96వేల ఆదాయము రూ.40,48 లక్షల క్యాష్ సంపాదించి మొట్టమొదటగా వరంగల్-1 డిపో వంద శాతం ఓఆర్ సాధించుట చాలా గర్వకారణమని సంతోషకరమని, డిపో మేనేజర్ వరంగల మోహన్‌రావు తెలిపారు. సిబ్బంది సెలవులు పెట్టకుండా అంకితభావంతో పనిచేయడం వల్లనే వంద శాతం ఓఆర్ సాధించినట్లు డిపో మేనేజర్ తెలియజేశారు. అనేక ప్రాంతాల్లో సిబ్బందికి వారి సోదరీమణులు ఆన్ డ్యూటీలో వారికి రాఖీలు కట్టి వారి విధులకు ఆటంకం కలగకుండా ప్రయాణీకులకు సేవ చేసే అవకాశం కల్పించిన ఉద్యోగుల సోదరీమణులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి రీజినల్ మేనేజర్ డి.విజయభాను, డిప్యూటీ ఆర్ఎంవో కేశరాజు, భాను కిరణ్, వరంగల్-1 డిపో సిబ్బందిని అభినందించి సిబ్బందికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వరంగల మోహన్‌రావు, అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్) శ్రీనివాసులు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి

పరకాల ఆగస్టు 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ప్రతి గ్రామంలో 50మందితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి గ్రామంలో కనీసం 50 మందితో వారి మాతృమూర్తి పేరు మీద ఉన్న తప్పకుండా మొక్కలు నాటి ఫోటోలు, వీడియోలు మేరిలైఫ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలత, పంచాయతీ కార్యదర్శులు వెంకటలక్ష్మణ్, కిరణ్, శ్రీనివాస్, సుమలత, ఫీల్డ్ అస్టెంట్లు కోమల, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ధర్నాకు పార్టీ శ్రేణులు రైతులు పాల్గొని విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, ఆగస్టు 21, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రునమాఫీ చేయాలంటూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించే ధర్నాను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు చేపడుతున్న ధర్నాకు పార్టీ శ్రేణులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అమలు కాని హామీలతో గద్దెనెక్కి ఒక పథకాన్ని పూర్తి చేయలేదని రాష్ట్ర రైతులందరికీ లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని గడువులు ఇచ్చుకుంటూ ఆగస్టు 15లోపు అరకొర రుణమాఫీ చేసి రైతులను మోసం చేశారని దానికి నిరసనగా పరకాల పట్టణంలో కాంగ్రెస్ రుణమాఫీ మోసంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్న నేపథ్యంలో రుణమాఫీ2 కానీ రైతులు, ప్రజలు, మహిళలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ధర్మారెడ్డి కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై రైతు రుణమాఫీలో నిబంధనలు పెట్టి మోసగిస్తున్న ప్రభుత్వానికి నిరసన తెలిసేలా రైతులు పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## లిటిల్ ఫ్లవర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

పరకాల, ఆగస్టు 21, ప్రభాతవార్త



అధిక, ఫీజులు వసూలు చేస్తున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ పరకాల మండల కమిటీ అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో రికార్డు అసిస్టెంట్ ఎస్తేరుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుందన్నారు. పాఠశాల ఆవరణంలో కనీసం ఆటస్థలం లేకపోవడం, తరగతి గదులు ఇరుకుగా ఉండడం, రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యా పేరుతో అధిక ఫీజులను వసూలు చేయడం, పాఠశాలల్లోనే పుస్తకాలు, నోట్‌బుక్స్ స్టడీ మెటీరియల్స్ అమ్ముకాలు జరుపుతున్నారని ఆరోపించారు. జనావాసాల్లో పాఠశాల ఉండడం వలన దాని చుట్టుపక్కల ఉండే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎంఇవో తక్షణమే స్పందించి లిటిల్ ఫ్లవర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివసాయి, సిద్దు, మహేష్, భార్గవ్, రమేషన, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోను సన్మానించిన ఉద్యోగులు

పరకాల, ఆగస్టు 21, ప్రభాతవార్త

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్తమ ఉద్యోగ అవార్డు తీసుకున్న సందర్భంగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు, కార్యాలయ సూపరింటెండెంట్ సి.హెచ్‌డి శైలశ్రీలను పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు మాట్లాడుతూ పరకాలకు వచ్చిన 6 మాసాలకే ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకోవడం గర్వంగా ఉందన్నారు. కార్యాలయ సిబ్బంది, ఏపీవో ఈజీయస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు అందరు కష్టపడి పని చేయడం వల్లనే అవార్డు వచ్చిందని అన్నారు. కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీవో ఇందిర, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

